కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 26 జనవరి 2024 | 16 పేజీలు

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



2లో...

## ఎన్నికలకు రాజకీయ పక్షాల

# సమాయత్తం



- మేనిఫెస్టోలు రూపొందించే పనిలో నిమగ్నం
- టిక్కెట్ల‌కై ఆశావహుల ప్రయత్నాలు
- నియోజకవర్గ సమీక్షల నిర్వహణకు సిద్ధమవుతున్న బిఆర్ఎస్
- ఆరు గ్యారెంటీల అమలుకై కాంగ్రెస్ చర్యలు
- మెజార్టీ స్థానాలు గెలుపుకై బిజెపి దృష్టి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ మాసంలో జరగనున్న నేపథ్యంలో వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికలకు సమాయాత్తమవుతున్నాయి. ఆయా పార్టీలు వ్యూహాలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అసెంబ్లీ నియోజకవర్గ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిల్లో సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తున్నారు.

2 లో..

## రాజన్న ఆలయ అభివృద్ధిలో

# మేమంతా భాగస్వామ్యం అవుతాం



2లో...

- భక్తులకు వసతులు నచ్చి మెచ్చేలా ఏర్పాట్లు చేస్తాం
- ప్రతి పైసా ప్రజా సంక్షేమం కోసమే వెచ్చిస్తున్నాం
- వేములవాడ రాజన్నను దర్శించుకున్న మంత్రి సీతక్క

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఎంతైతే అభివృద్ధి చెందాలో ఆ విధంగా జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థాన అభివృద్ధికి సంబంధించిన సమావేశం ఏర్పాటు చేస్తామని, రాజన్న ఆలయ అభివృద్ధిలో మేమంతా భాగస్వామ్యం అవుతామని రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (దాసరి అనసూయ) అన్నారు.

2వ పేజీలో...

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం



### పోలీస్ స్టేషను ఆశ్రయించిన బాలిక కుటుంబ సభ్యులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: మైనర్ బాలికపై అత్యాచారయత్నం జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్ళితే మైనర్ బాలిక కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మార్కండేయ కాలనీకి చెందిన యువకుడు గొల్లపల్లి కాలనీకి చెందిన మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేయబోతుండగా అక్కడే ఉన్న స్థానికులు యువకుడికి దేహశుద్ధి చేయడంతో యువకుడు అక్కడి నుండి పరారయ్యాడు.

## మున్సిపల్ అవిశ్వాస గండం..

# కొండెక్కింది

2లో...

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రాష్ట్రంలో రాజకీయాలకే.. రంగులు పులుముతూ వాటి విలువలను తుంగలో తొక్కుతూ సొంత పార్టీ.. ప్రతిపక్ష పార్టీ అనే తేడాలు లేకుండా పైసామే పరమాత్మ అనే విధంగా హుజురాబాద్ నియోజకవర్గ రాజకీయాలు రాష్ట్ర రాజకీయాలకే ఓనమాలు నిర్మిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు.. అక్షరాల ఈ నియోజకవర్గంలో జరుగుతున్న తంతు కూడా అదే అంటున్నారు ప్రజలు.

ఉత్కంఠకు తెరవీడింది.. ఆ ఒకే ఒక్క కౌన్సిలర్.. హాజరైంది



# మున్సిపల్ అవిశ్వాస గండం.. కొండెక్కింది

మొదటి పేజీ తురువాయి..



2021 అసెంబ్లీ ఉప ఎన్నికల నుండి హుజురాబాద్ నియోజకవర్గంలో గ్రామ పంచాయితీ మొదలుకుని జిల్లా పరిషత్ వరకు రాజకీయాలు అంటేనే రంగు రంగుల కరెన్సీ నోట్లు అనే విధంగా ఇక్కడి రాజకీయ పరిస్థితులు దాపరించాయి. వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో దాదాపు నెల రోజుల క్రితం ఏర్పడిన రాజకీయ సంక్షోభం ఒక్కసారిగా మున్సిపాలిటీలో అవిశ్వాసరంగానికి దారితీసింది. ఒకే పార్టీకి చెందిన కౌన్సిలర్లు రెండు గ్రూపులుగా మారిపోయి, 25రోజుల పాటు రాజకీయ క్యాంపు కార్యక్రమాలు నిర్వహించారు. తీరా అవిశ్వాస తీర్మాణానికి 25వ తేది గురువారం ఉదయం 10గంటల కల్ల స్థానిక మున్సిపాలిటీ కార్యలయంలో అధికార యంత్రాంగం, భారీ పోలీస్ భద్రత ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా కరీంనగర్ ఆర్డివో మహేశ్వర్, ఆయన సిబ్బంది, హుజురాబాద్ ఎసిపి జీవన్‌రెడ్డి, సిఐలు బర్పాటి రమేష్, రమేష్‌లు భారీ పోలీస్ భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. తీర సమయానికి మున్సిపాలిటీ కార్యలయానికి మీడియా ప్రతినిధులు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్న తరుణంలో మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మి ఒకే ఒకరు హాజరైయ్యారు. సమయం దాటి పోవడంతో అధికారులు ఆ సమయాన్ని మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికల అధికారి మహేశ్వర్ పొడగింపు చేసారు. అయినప్పటికి రెండు రాజకీయ క్యాంపుల నుండి 29మంది కౌన్సిలర్లలో ఏ ఒక్కరు హాజరుకాకపోవడంతో అవిశ్వాస గండం.. కొండెక్కింది. దీనితో నెల రోజులుగా ఉత్కంఠ భరితమైన రాజకీయాలకు తెరవీడింది. మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్నికల అధికార యంత్రాంగం అవిశా ్వసం వీగిపోయినట్లుగా ఒక పత్రాన్ని విడుదల చేసారు. అనంతరం విలేకరల సమావేశంలో ఎన్నికల అధికారి మహేశ్వర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న చైర్మన్ రాజేశ్వర్‌రావుపై 23వ వార్డు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య అవిశ్వాస తీర్మాణం పెట్టారని, జిల్లా కలెక్టర్ ఆధేశాల మేరకు ఈరోజు ఇక్కడకు వచ్చి అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని, షెడ్యూల్ ప్రకారంగా ఉదయం 10గంటల కల్ల అందరు హాజరుకావాల్సి ఉండే.. అందులో కేవలం ఒకే ఒక సభ్యురాలు హాజరుకావడం జరిగిందని, ఆ తదుపరి మరో అరగంట వేచి చూసామని, ఎవరు రాకపోవడంతో మధ్యాహ్నం ఒంటి గంట వరకు సమయాన్ని పొడగించడం జరిగిందని, అప్పటికి ఇరువర్గాలు ఎవరు



హాజరుకాకపోవడంతో.. మల్లయ్య పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందని ఎన్నికల అధికారి మహేశ్వర్ వెల్లడించారు. మున్సిపల్ నిబంధనల ప్రకారంగా 30మంది వార్డు కౌన్సిలర్ ఒక ఎక్స్‌అఫిషియో మెంబర్ మొత్తం 31మందికి గాను, 21మంది హాజరు కావల్సి ఉండగా, కేవలం ఒకరే రావడంతో అవిశ్వాసం వీగిపోయిందని ఎన్నికల అధికారి మహేశ్వర్ అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

**రెండు గ్రూపుల్లో ఆ ఏడుగురు కౌన్సిలర్లే..** రాజకీయాలు అంటేనే నువ్వా.. నేనా.. అనే విధంగా ఎవరి పార్టీలో వారు హీరోల్లా ఫీలవుతారు.. అలాంటిది. 30మంది కౌన్సిలర్లలో కొందరు కౌన్సిలర్లు తిరుగుబాటు అభ్యర్థి పక్షాన అవిశ్వాసం పెట్టాలని సంతకాలు చేసారు. అదే కౌన్సిలర్లు ప్రస్తుతం ఉన్న చైర్మన్ పక్షాన మాదే అసలు సిసలైన పాలకవర్గం అని, ఇటు వైపు కూడా సంతకాలు చేసారు. ఇరు వర్గాలు జిల్లాలో అధికార యంత్రాగానికి అవిశ్వాసాలపై వినతి పత్రాలు సమర్పించుకున్నారు. తీరా రాజకీయ క్యాంపులలో అడుగులు పెట్టిన వారు మధ్యలో ఆ క్యాంపులను వదిలేసి మరో క్యాంపులోకి అడుగుపెట్టారు. బేరాసారాలు బాగానే కొనసాగినట్లు జమ్మికుంట పట్టణంలో పుకార్లు షికార్లు చేసాయి. ఒక వర్గంలో 15మంది.. మరోక వర్గంలో 14మంది కౌన్సిలర్లు ఉండిపోవడం జరిగింది. మధ్యమధ్యలో ఒకరి రాజకీయ క్యాంపులపై మరోక వర్గం మాటలతో దూషణలు, వాగ్వాదాలు, నెట్టుకోవడాలు జరిగి పోలీసుల రంగప్రవేశం జరిగి, వారి జోక్యంతో సద్దుమనిగిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఈ 30మందిలో ఏడుగురు కౌన్సిలర్లు అత్యంత చాకచౌక్యంగా సమాకాలిన రాజకీయ ఒరవడి సృషి ్టంచుకుని, రెండు క్యాంపుల వద్ద అందిన కాడికి దండుకోవడంతో.. అసలు రాజకీయ సంక్షోభం ఇక్కడ మొదలైంది. వారు క్యాంపుల్లోనే ఉంటారు.. అవిశ్వాసానికి రానంటారు.. ఊరిపొలిమేరకు వచ్చాక.. 21మంది సభ్యులము మనము లేము.. అక్కడిదాక ఎందుకు అంటారు.. అక్కడికెళ్లాక రెండు వర్గాలు ఎదురెదురైతే ఎవరి పక్షాన నిలువాలో.. ఎవరికి చేయిలేపాలో.. ఆ ఏడుగురికి 25రోజులుగా మనస్సున మనస్సు లేకుండా పోయింది. దీనితో క్యాంపు భారాలు మోస్తున్న వ్యక్తులకు, ఈ ఏడుగురు కొరకరాని కొయ్యగా మారిపోవడం చివరకు ఇరువర్గాల మున్సిపాలిటీ ముఖద్వార గేటు వరకు రాకపోవడంతో.. రొట్టెముక్క విరిగి నేతిలో పడ్డాట్లయింది... అంత ఊపిరి పీల్చుకున్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారయత్నం

మొదటి పేజీ తురువాయి..

మైనర్ బాలిక సాయంత్రం పేడకు అని బయటికి వెళ్ళగా అక్కడే బాలిక కొరకు కాపు కాస్తున్న యువకుడు బాలకను లాకెళ్ళి ఒక ఖాళీ ప్రదేశంలోకి తీసుకెళ్లి అత్యాచారయత్నం ప్రయత్నం చేస్తుండగా పలువురు చూడడంతో యువకుడు అక్కడి నుండి పరారైనట్లు సమాచారం. సదరు బాలిక ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు జరిగిన సంఘటన తెలపడంతో కుటుంబ సభ్యులు రాత్రి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ సంఘటన గురువారం సాయంత్రం సుమారు ఐదు , ఆరు గంటల సమయంలో జరిగినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

# ఆరోగ్యకర ప్రజాస్వామ్య నిర్మాణానికి ఒక్కటావుదాం

**- జాతీయ ఓటరు దినోత్సవంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**- కలెక్టరేట్ ఆవరణలో అధికారులతో ప్రతిజ్ఞ**

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త :** ఆరోగ్యకర ప్రజాస్వామ్య నిర్మాణానికి ఒక్కటవుదామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవంలో బాగంగా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో వివిద శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ గురువారం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసినందుకు అన్ని శాఖల అధికారులను అభినందించారు. ఎన్నికల ప్రక్రియ నిరంతరం ఉంటుందని నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు నిరంతరం ప్రజలతో మమేకం అవుతారని యువత ఓటు హక్కు నమోదు చేసుకునేలా ఓటు వేసేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

**సీనియర్ ఓటర్లను సన్మానించిన అడిషనల్ కలెక్టర్ పూజారి గౌతమి...** జాతీయ



ఓటరు దినోత్సవం సందర్భంగా సమీకృత కార్యాలయాల సముదాయంలో సీనియర్ ఓటర్లను జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి సన్మానించారు. అలాగే పలువురు నూతన ఓటు హక్కు నమోదు చేసుకున్న వారికి ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సిరిసిల్ల ఆర్‌డిఓ ఆనంద కుమార్, ఎస్డీసీ గంగయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తురువాయి..

**కరీంనగర్, ప్రభాతవార్త** గణతంత్ర దినోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను సందర్శించి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఘనంగా వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీసీపీ రాజు, ఆర్డిఓ మహేశ్వర్, ఏసీపీలు ప్రతాప్, నరేందర్, ఇంచార్జ్ మున్సిపల్ కమీషనర్ స్వరూప రాణి, డిఈఓ జనార్ధన్ రావు, డిడబ్ల్యుఓ సరస్వతి, తహసిల్దార్‌లు రాజేష్, నవీన్ కుమార్, సురేష్, ఆర్‌ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధిలో

# మేమంతా భాగస్వామ్యం అవుతాం

మొదటి పేజీ తురువాయి..

గురువారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంత్రి సీతక్క తమ కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయ అతిథి గృహంకు చేరుకున్న మంత్రికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు పూల మొక్కలు బహుకరించి, సాదర స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అద్దాల మండపంలో వారికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ స్వామి వారి తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మన పూర్వీకులు మనకు వారసత్వంగా ఇచ్చిన తెలంగాణలోని రాజన్న ఆలయం, సమ్మక్క సారలమ్మ జాతర, ఇతర ఆధ్యాత్మిక క్షేత్రాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైన ఉందని అన్నారు. వీటి ప్రాశస్త్యం దేశం మొత్తం తెలిసేలా విస్తృత ప్రచారం చేయడమే కాకుండా, ఇక్కడకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. రాజన్న ఆలయం అభివృద్ధిలో మేము భాగస్వామ్యం అవుతామని అన్నారు. పంచాయతీ ఎన్నికలు ఇప్పటికప్పుడు నిర్వహించే పరిస్థితి లేదని ఆమె తెలిపారు. దానికి సంబంధించి ఎట్లా చేయాలో అనేది ఇవాళ, రేపు నిర్ణయిస్తామని అన్నారు. స్టేట్ ఫైనాన్స్ నిధులు ఇతర పనులకు వెచ్చించడం వల్లే సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు మొత్తం పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి తెలిపారు. నిధుల లభ్యత బట్టి సర్పంచ్‌ల పెండింగ్ బకాయిలను దశలవారీగా చెల్లించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి నెల 5వ తేదీలోగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లల వేతనాలు అందేలా చూస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి ప్రతి పైసా ప్రజా సంక్షేమం కోసమే వెచ్చిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.

**తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి...** తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కోరుకున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అప్రతిహాసంగా కొనసాగించేందుకు ఆశీస్సులు అందించాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని దేవున్ని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు ముందు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం, పూజించడం మా అమ్మ నాన్న కుటుంబ సభ్యులకు ఆనవాయితీగా వస్తుందని అన్నారు. మొదట ఇక్కడ మొక్కులు చెల్లించుకున్న తరువాత ఫిబ్రవరిలో జరుగనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు ఇక్కడి నుంచి తీసుకెళ్లిన అక్షింతలు, నైవేద్యాలను అక్కడ సమర్పిసా ్తమని అన్నారు. వారి వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులున్నారు.

# ఎన్నికలకు రాజకీయ పక్షాల సమాయాత్తం

మొదటి పేజీ తరువాయి

పక్కా రపణాలికతో ముందుకు సాగేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. మేనిఫెస్టోలను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ఓటర్లను ఆకర్షించేలా మేనిఫెస్టోలను తయారు చేసి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ప్రయత్నిసు ్తన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు ఓటర్లను ఆకర్షించడంతో ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెల్చుకుని రాష్ట ్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలు జరుగుతున్నాయి. మిగతా నాలుగింటిని లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే లోపే అమలు చేసేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత ్వం కృషి చేస్తుంది. మెజార్టీ స్థానాల్లో గెలుపొందాలంటే గ్యారెంటీలు అనుకున్న సమయంలోపు అమలు చేయక తప్పదు. అంతే కాకు ండా నోటిఫికేషన్ జారీ లోపే మెగా డీఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఉపాధ్యాయ పోస్టుల సంఖ్యను పెంచి నోటిఫికేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటుంది. అదే విధంగా దేశ వ్యాప్తంగా వెనుకబడిన వర్గాల ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ కులగణనను చేపట్టనున్నట్లు మేనిఫెసో ్ట ద్వారా ప్రజలకు తెలియజేసేందుకు సన్నద్ధమవుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో నిరాశలో ఉన్న వారిలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు వరుస సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ కేడర్‌ను అలర్టు చేస్తున్నారు. లోక్‌సభ ఎని ్నకల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని బిఆర్‌ఎస్ నాయకత్వం భావిస్తుంది. కాంగ్రెస్ గ్యారెంటీలను అమలు చేయకపోతే ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. బిఆర్‌ఎస్ నుండి టిక్కెట్లు సాధించేందుకు ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ అధ్యక్షుడు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిసి టికె ్కట్లు ఇవ్వాలని పలువురు కోరారు. అభిప్రాయ సేరణ అనంతరం గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చేందుకు పార్టీ నాయకత్వం ఆలోచిస్తుంది. కాగా బిజెపి కూడా రాష్ట్రంలో మెజార్టీ స్థానాల గెలుపుపై దృష్టిసారించింది. కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తుంది. ఇప్పటికే వరుస సమావేశాలను నిర్వహిస్తూ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకుంటుంది. ఆశావహులు టిక్కెట్ల కోసం ధరఖాస్తులు చేసుకోగా పరిశీలిస్తుంది. గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇచే ్చందుకు ముఖ్యంగా బిసిలకు ప్రాధాన్యత కల్పించేందుకు అన్ని కోణాల్లో పరిశీలిస్తుంది. వామపక్షాలైన సిపిఐ, సిపిఎం లోక్‌సభ ఎన్నికలో ్ల అనుసరించాల్సిన వ్యూహాలపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. వామపక్షాలు మాత్రం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరిచేందుకు సమాయాత్తం అవుతుంది. ఏది ఏమైనప్పటికీ లోక్‌సభ సమరానికి వివిధ రాజకీయ పార్టీలు సమాయాత్తం అవుతున్నాయి.

## వెల్గొండ గ్రామంలో జాతీయ ఓటర్ దినోత్సవం



బుగ్గారం,ప్రభాతవార్త :
గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేసిన అనంతరం పిల్లలకు ఓటింగ్ ప్రక్రియపైన అవగాహన కల్పించడానికి పాఠశాల నాయకుల్ని ఎన్నుకోవడం జరిగింది. విద్యార్థులు చక్కగా పివో,ఓపివోలుగా ఏజెంట్లుగా చక్కగా నిర్వహించారు. విద్యార్థులు అందరు ఓటింగ్లో పాల్గొన్నారు.అనంతరం లెక్కింపు ప్రక్రియ నిర్వహించారు.ఇందులో బండ చంద్రు,ఎస్పిఎల్గా వైష్ణవి,వైస్ ఎస్పిఎల్గా ఎన్నుకోబడ్డారు.ఎన్నికైన విద్యార్థులచే పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్రెడ్డి,ప్రమాణ స్వీకారం చేయించి అభినందించారు. ఉపాధ్యాయులు కిరణ్, కళ్యాణ్, షకీల్, శ్రీనివాస్, కొండల్రెడ్డి, వంశీ పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో నేడు రేపు సృజనోత్సవ

### జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్

### మంత్రులు తుమ్మల, పొంగులేటి, ప్రముఖ సినీ హీరోయిన్ అనన్య రాక

ఖమ్మం విద్యా విభాగం,జనవరి 25, ప్రభాతవార్త :
ప్రియదర్శిని విద్యా సంస్థల సృజనోత్సవ 2024 మహిళల జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ ఈ నెల 26,27వ తేదీలలో జరుగనుందని ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత డా॥ కాటేపల్లి నవీన్బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్బాబు మాట్లాడుతూ.. ఈ నెల 26,27న 2రోజులు జరిగే సృజనోత్సవ్ 2024కార్యక్రమంలో విద్యార్థులలోని సాంకేతిక పరిజ్ఞానం, సాంస్కృతిక పరిజ్ఞానాన్ని వెలికి తీయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం కేవలం ఇంజనీరింగ్, పీజీ డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంటర్మీడియట్ చదివే బాలికలకు మాత్రమే అని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, సాంకేతిక క్విజ్, వినూత్న ప్రాజెక్ట్స్, షార్ట్ ఫిల్మ్స్, వ్యాసరచన, ఉపన్యాసం, సాధారణ క్విజ్, నృత్యం, వెస్టర్న్, జానపద సాంప్రదాయం సోలో, గ్రూప్, సంగీతం, సోలో గ్రూఫ్, ఫ్యాషన్ షో, రంగోలి, మోహెంది మొదలగు సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమాలపై పోటీ ఉంటుందని తెలిపారు. 27వ తేదీన జరిగే ముగింపు సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాకతీయ విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య టి రమేష్, ప్రముఖ కవి షేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజీఎం ఎ హన్మంత్రెడ్డి, ప్రముఖ సినీ హీరోయిన్ అనన్య నాగళ్ళ, సినీ గాయకులు అనిరుథ్, సౌజన్య తదితరులు పాల్గొంటారని నవీన్బాబు పేర్కొన్నారు. సృజనోత్సవ 2024 కన్వీనర్గా అట్లూరి వెంకటరమణ, కో ఆర్డినేటర్గా ఎం శివకుమార్లు వ్యవహరిస్తారని నవీన్బాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ బి గోపాల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ వి రామారావు, ఎం వెంకటేశ్వరరావు, హెచ్వోడీలు నర్సింహారావు, రమేష్, కుమారస్వామి, విల్సన్, హరికృష్ణ, అధ్యాపకులు, వివిధ పోటీల నిర్వాహక బృందం పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఖమ్మం మున్సిపల్ కమిషనర్

ఖమ్మం కార్పోరేషన్, ప్రభాతవార్త :
గురువారం 14వ జాతీయ ఓటరు దినోత్సవంను పురస్కరించుకుని హైదరాబాద్లో జరిగిన వేడుకల్లో ఓటరు నమోదు అధికారి కేటగిరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేటర్లు, పలు శాఖల అధికారులు హర్షం వ్యక్తం చేశారు.




## ప్రజాస్వామ్యానికి ఓటే పునాది : ఆర్డీఓలు రాజేశ్వర్, మధు




కోరుట్ల, ప్రభాతవార్త
ప్రజాస్వామ్యానికి ఓటే పునాదని, ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ భవిష్యత్తులను మార్చుతుందని కోరుట్ల, మెట్పల్లి ఆర్డీఓలు రాజేశ్వర్, దూలం మధుగౌడ్లు అన్నారు. పట్టణంలోని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పలు కళాశాలల విద్యార్థులచే అంబేడ్కర్ చౌరస్తా వద్ద నుండి నందిచౌరస్తా వరకు ఓటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నివసించే 18సంవత్సరాలు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని, ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో జాతి, మతం, కులం, వర్గం, భాష తారతమ్యాలు లేకుండా ఎలాంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నిక్కల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిషన్, డిప్యూటీ తహశీల్దార్ జగదీశ్వర్రావు, ఎస్సై కిరణ్కుమార్, ఆర్ఐ భూమేశ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నమో నవమత్ డేటా సమ్మేళన్ అవగాహన



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త
నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ సూచనల మేరకు బీజేపీయం పట్టణ అధ్యక్షుడు సాయిచందు ఆధ్వర్యంలో నమో నవమత్ డేటా సమ్మేళనం పట్టణంలోని శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన, యువతీ యువకులకు మొదటి ఓటర్స్ నరేంద్ర మోదీ మద్దతుగా క్యూర్ కోడ్ స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకొని మద్దతు తెలుపాలని వివరించామన్నారు. కలిసి నడుద్దాం, కలిసి ఆలోచిద్దాం, కలిసి సంకల్పిద్దాం , కలిసి దేశాన్ని ముందుకు తీసుకెళ్దాం అని నరేంద్రమోదీ ఆలోచనలకు అనుగుణంగా న డుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, నాయకులు పేసిర నర్సయ్య, పెండెం గణేష్, సుదవేని మహేష్, తిరుమలవాసు, అశోక్, రంజిత్, లక్ష్మీనారాయణ, ప్రకాశ్, ప్రవీణ్, వెంకటి, చాంద్పాషా, అక్బల్, నవీన్, రాజశేఖర్, సాయి, సంతోష్, వెంకటేష్, ప్రశాంత్, రమణ, లవకుమార్లు, మణి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక రంగానికి మహమూద్ అలీ చేసిన సేవలు చిరస్మరనీయం

కథలాపూర్, ప్రభాతవార్త
బడుగు, బలహీన కార్మిక వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన కమ్యూనిస్టు యోధుడు కార్మిక సంఘాల నేత మహబూబ్ అలీ కార్మిక రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సుతారి రాములు అన్నారు. మండలంలోని సిరికొండ గ్రామంలో మహబూబ్ అలీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీ కార్మికులకు కూలీ ధరల పెంపు, పీఎఫ్, కరువు భత్యం, బోనస్, పెన్షన్, సంక్షేమ పథకాల సౌకర్యం కోసం అనేక ఉద్యమాలు చేసి, సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని, కార్మికుల హక్కుల సంక్షేమం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు భాగమ్మ, రాధ, భూమారెడ్డి, దశరథం, భూమయ్య, చాంద్పాషా, వంశీకృష్ణ, సమీర్, హన్మక్క, పద్మ, లక్ష్మీ, గంగు, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## గ్రామాలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులు అభినందనీయం

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



ధర్మపురి,ప్రభాతవార్త :
ధర్మపురి నియోజకవర్గంలోని గ్రామాల సర్పంచులు తమ పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనులు అభినందనీయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా నియోజకవర్గానికి చెందిన సర్పంచుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువారం ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించగా ఇట్టి కార్యక్రమంలో కొప్పుల ఈశ్వర్ పాల్గొని సర్పంచులను,వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు.సర్పంచులు తమ ఐదేళ్ల పదవికాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేశారని పేర్కొన్నారు.కెసిఆర్ ప్రభుత్వం ఉన్నంత వరకు వ్యవసాయానికి నీళ్లు వచ్చాయని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో నీళ్లు రావడంలేదని ఇట్టి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.గ్రామ సర్పంచులపై కాంగ్రెస్పార్టీ వారు కుట్రపూరితమైన కేసులను పెడుతున్నారని ఆరోపించారు.రైతు సంక్షేమం కోసం కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే,ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు నిర్వహించిన బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## ఎండపల్లి మండలం డిప్యూటీ తహశీల్దార్కు మర్యాదపూర్వకంగా సన్మానం



ఎండపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల తహశీల్దార్ కార్యాలయానికి నూతనంగా విచ్చేసిన నాయాబ్ తహశీల్దార్ ఎండ్ర అనిల్కుమార్ను మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది.కార్యక్రమానికి తహశీల్దార్ ఉదయ్ కుమార్,గిరిధావర్ కరుణాకర్,స్థానిక సర్పంచ్ మారం జలేందర్రెడ్డి, మారేడుపల్లి గ్రామ సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ మైలారం సతీష్,మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు గౌరీ చిరంజీవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.
జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్లను ఘనంగా సన్మానించారు. నూతనంగా 18 సంవత్సరాలు నిండి కొత్తగా ఓటరు నమోదు చేసుకున్న వారిని శాలువాతో సన్మానం చేసి, ఓటరు కార్డు అందజేసి, ఓటరు ప్రతిజ్ఞను అందరితో చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఆర్ఐ స్వాతి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం

## పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన... ఎమ్మెల్యే విజయరమణారావు



ఓదెల,ప్రభాతవార్త : ఓదెల మండలం కొమిర గ్రామానికి గురువారం పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవానికి శంకుస్థాపనకు వచ్చిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ మహిళలు,నాయకులు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. గ్రామంలో ఎస్డిఎఫ్, సిడిపి, ఎన్ఆర్ఈజిఎస్, డిఎంఎఫ్టతి అలాగే గ్రామపంచాయతీ నిధులు మొత్తం 50 లక్షల రూపాయలతో పలు సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ,మదలేయ్య దేవాలయ నిర్మాణాలను జీపీ నిధులు 14లక్షల రూపాయలతో నిర్మించిన కోమిరె గ్రామనూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి అనంతరం సిఆర్ఎస్ నిధులు 2 కోట్ల రూపాయలతో కొమిరే నుండి అబ్బిడిపల్లి వరకు బి.టి రోడ్కు శంఖుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు వారిని గ్రామ సర్పంచ్ మూల మూమేశ్వరి ప్రేమ సాగర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గోలి లింగారెడ్డి, పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు వివిధ సంఘాల నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొమురె నుండి అబ్బిడిపల్లి వరకు తారురోడ్డు పూర్తి కాగానే కొమురె నుండి ఓదెల శ్రీ మల్లాజిన్న స్వామి దేవాలయం వరకు బిటి రోడ్డు మంజూరు చేస్తానని అలాగే మహిళలకు మహిళ భవనాన్ని మంజూరు చేస్తానని ఐదు సంవత్సరాలు రైతులు ధాన్యాన్ని అమ్ముకోవడంలో తరుగు పేరుతో ఎంతో నష్టపోయారని ఇప్పుడు ధాన్యాన్ని అమ్ముకోవడంలో ఎలాంటి కటింగులు లేకుండా చూసే బాధ్యత నాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.యాకన్న,ఎంపీడీవో జి.సత్తయ్య, ఎంపీవో వాజిద్,ఏయ్ సమ్మిరెడ్డి, గ్రామసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ఉమామహేశ్వరి ప్రేమసాగర్‌రెడ్డి, ఎంపిటిసి ఐ రెడ్డి సరోజన కిషన్‌రెడ్డి,ఉపసర్పంచ్ గోలి లింగారెడ్డి, వైస్ ఎంపిపి అంబాల కొమురయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్యయాదవ్,సర్పంచ్ అంకం రమేష్, ఎంపిటిసిలు రాగిడి రవీందర్‌రెడ్డి, తిప్పారపు శారద సంపత్,చీకట్ల మొండయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు బోడకుంట శంకర్, పుప్పాల శంకర్, చొప్పరి రాజయ్య,రాచర్ల లింగయ్య, జక్కుల వెంకటస్వామి, విజేందర్‌రెడ్డి, కొత్తిరెడ్డి, తిరుపతిరెడ్డి, ఆళ్ల సుమన్‌రెడ్డి,రెడ్డి రజనీకాంత్, పడాల రాజు, కంకణాల భాస్కర్‌రెడ్డి,వంగ శ్రీనివాస్,సూత్రాల రవి, సాగర్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఎన్నికలల్లో ఓటు వేయడానికి యువతను ప్రోత్సహించేందకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు, కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు, తదిరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రణాళిక

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త: మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో జిపిడి గ్రామ సభ నిర్వహించారు. ఈ మేరకు 2024 25 ఆర్థిక సంవత్సరంలో ఏఏ పనులకు ఖర్చు చేస్తారో తెలుసుకొని గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం గౌడ్,ఎంపీటీసీ ప్రియాంక, కార్యదర్శి అనూష,ఎంఈఓ నరేశం,ఎపీఓ శంకర్, వార్డుసభ్యులు, అంగన్‌వాడి టీచర్లు,ఆశావర్కర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎలిగేడులో జాతీయ ఓటర్ దినోత్సవం



ఎలిగేడు,ప్రభాతవార్త : ప్రజాస్వామ్యంలో మనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసే అధికారం రాజ్యాంగం మనకు ఓటు హక్కును కల్పించిందని ఎలిగేడు తహసీల్దార్ స్వర్ణ అన్నారు. గురువారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 261263264 బూతులలో ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలజతో పాటు బిఎల్ఓ లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న ఉండి లెక్కింపు జనవరి 30న



ఓదెల,ప్రభాతవార్త : ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం ఉండి లెక్కింపు 30 జనవరి 2024 మంగళవారం ఉదయం 9 గంటలకు జరుగుతుందని ఆసక్తికర భక్తులు ఉండి లెక్కింపులో పాల్గొనవలసిందిగా ఆలయ కార్య నిర్వాహ అధికారి బి.సదయ్య తెలిపినారు.

# బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశానికి కోరుట్ల ఏజెంట్లు

కోరుట్ల, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కోరుట్ల బూత్ లెవల్ ఏజెంట్లు 5బస్సుల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల అధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, జెట్టి లింగంలు మాట్లాడుతూ ఈ సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే హాజరై బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ ఏర్పాటు చేశారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకొని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలు కైవసం చేసుకుంటాయని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో ఓటరు దినోత్సవం



కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో స్థానిక తహసీల్దార్ జహీద్ పాషా ఆధ్వర్యంలో ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును మనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసే అధికారం ఇచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సిటిజన్ ఓటర్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది బిఎల్వోలు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు



ఓదెల,ప్రభాతవార్త : ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా వృద్ధ ఓటర్లను తహసీల్దార్ బి.యాకన్న శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బి.యాకన్న మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అందరి తోటి ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.రాజేందర్,పాఠశాల ప్రధానోధ్యాయురాలు పద్మ,ఎస్ఎంఎస్ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు బిఎల్‌వోలు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు జాతీయ పతాకావిష్కణ

గోదావరిఖని, ప్రభాతవార్త. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు ఉదయం 9గంటలకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్ తెలిపారు. సకాలంలో హాజరు అయి వేడుకలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# మహిళల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## శ్రామిక మహిళా సమన్వయ జిల్లా కమిటీ కన్వీనర్ గద్దం జ్యోతి



గోదావరిఖని, ప్రభాతవార్త. సింగరేణిలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న మహిళల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని శ్రామిక మహిళా సమన్వయ జిల్లా కమిటీ కన్వీనర్ గద్దం జ్యోతి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిడికె 1, 3వ ఇంక్లయిన్ కమిటీ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు వారి సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. సర్ఫేస్లో పని చేస్తున్న ప్రాంతాలలో వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక బంకర్ 1, 2వద్దఉ పని కేటాయించినప్పుడు వారికి అక్కడికి వెళ్లడం, తిరిగి తీసుకు రావడానికి కంపెనీ వెహికిల్ ఏర్పాటు చేయాలని, మైన్స్‌పై వాష్ రూమ్స్‌తో కూడిన ప్రత్యేక రెస్ట్ రూం ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని ఈ వినతి ద్వారా కోరారు. కార్యక్రమంలో నాయకులు మేదరి సారయ్య, రాజమొగిలి, దాసరి సురేష్, జి.సాయికృష్ణ, ఈ.సాగర్, నీలి రాజయ్య, ఐ.రమేష్, సమత, కళావతి, సంగీత, కరుణ, సుమలత, శివకుమారి, దివ్య, గీతాంజలి, సంధ్యారాణి, స్వప్న, వినోద తదితరులున్నారు.

# కోరుట్ల వాసికి డాక్టరేట్

కోరుట్ల, ప్రభాతవార్త: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగిలిపేట్ బయాలజీ ఉపాధ్యాయునిగా ప నిచేస్తు జాతీయ స్థాయి నెట్, రాష్ట్ర స్థాయి సెట్ పరీక్షల్లో ఉత్తీర్ణత పొందిన చింతకింది ఉదయ్ ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రొఫెసర్ లక్ష్మీభవాని పర్యవేక్షణలో వృక్షశాస్త్ర విభాగంలో లోరంథస్ లాంగిఫ్లోరస్, లాంగిఫ్లోరస్ డెస్ యొక్క ఫైటోకెమికల్ పారామీటర్ల పంపిణీ, విశ్లేషణపై హైదరాబాద్‌లోని వివిధ హోస్ట్‌లు అనే అంశంపై చింతకింది ఉదయ్ పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. డాక్టరేట్ సాధించిన ఉదయ్‌ను పలువురు ఉపాధ్యాయులు, సంఘ నాయకులు, మిత్రులు అభినందించారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే ఆయుధం

వెల్గటూర్,ప్రభాతవార్త :



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తాహశీల్దార్ శేఖర్ అన్నారు.జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో తహశీల్దార్ ఆర్.శేఖర్ అధ్యక్షతన గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన వారు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.అనంతరం ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఎన్నికైన కోదండరాంకు అభినందనలు

### తెలిపిన టీ పెన్షనర్ల సంఘం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ విద్యావంతుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,తెలంగాణ రాజకీయ జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం సార్ గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంలో తెలంగాణ పెన్షనర్ల కేంద్రం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కలిసి తమ రాష్ట్ర,జిల్లాల బాధ్యులు తదితరులు అభినందనలు తెలిపినట్లు జగిత్యాల జిల్లా తెలంగాణ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. గురవారం జిల్లా తెలంగాణ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో అసోసియేషన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.నికార్సైన ఉద్యమ నాయకుడైన కోదండరాం సర్ సేవలు గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యావత్ మంత్రివర్గం గవర్నర్ కోట కింద ఎమ్మెల్సీగా ఎన్నికకు సహకరించిన ప్రభుత్వానికి టీపీసిఏ అసోసియేషన్ జగిత్యాల జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. తాను సభాధ్యక్షుడిగా జగిత్యాలలో మొట్టమొదటిసారిగా సర్దార్ సత్రంలో తెలంగాణ ఉద్యమ కార్యాచరణ సదస్సు నిర్వహించగా ఆ సదస్సులో ముఖ్య అతిథిగా కోదండరాం సార్ ఆహ్వానితులుగా దేశపతి శ్రీనివాస్,సిహెచ్‌వి ప్రభాకర్‌రావు,రాష్ట్ర ఉద్యమ ప్రముఖులు హాజరు అయిన విషయాన్ని గుర్తు చేశారు.ఇక భవిష్యత్తులో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు అలాగే తెలంగాణ ఉద్యోగులు ఉద్యమకారుల ఆకాంక్షలు సైతం నెరవేరుతాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పెన్షనర్ల ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, అసోసియేషన్ సహాయ అధ్యక్షుడు పి.హన్మంతరెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షులు వెలుముల ప్రకాష్,ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు, నారాయణ, యాకూబ్‌హుస్సేన్, సత్యనారాయణ, ఎండి ఎక్బాల్, నర్సయ్య, హన్మండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## అత్త సంరక్షణను కోడలే చూసుకోవాలి

### జార్ఖండ్ హైకోర్టు తీర్పు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



వృద్ధాప్యంలో ఉన్న అత్త సంరక్షణ బాధ్యత కోడలే చూసుకోవాలని జార్ఖండ్ హైకోర్టు తీర్పునిచ్చిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు న్యాయవాది హరి అశోక్‌కుమార్ సీనియర్ సిటిజెన్స్ సమాచారం కోసం తెలిపారు.విడాకుల కేసు విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.భర్త తల్లి,అమ్మమ్మలు బాగోగులు కోడలే చూసుకోవాలని వారి నుంచి విడిపోయి వేరుగా కాపురం పెట్టాలని భర్తపై ఒత్తిడి చేయరాదని జస్టిస్ సుభాష్ చంద్ ఆ తీర్పులో స్పష్టం చేశారు.విడాకుల కేసులో (రుద్ర నారాయణ్ రే వర్సెస్ ప్రియాళీ రే చటర్జీ) రూ.30 వేలు భార్యకు,రూ.15 వేలు కుమారుడికి మనోవర్తి చెల్లించాలని దూమ్కా లోని ఫ్యామిలీ కోర్టు తీర్పు చెప్పగా దీనిని సవాల్ చేస్తూ భర్త హైకోర్టును ఆశ్రయించారు. ఎలాంటి కారణం లేకుండా భర్త నుండి విడిపోయినట్లయితే మనోవర్తి భార్యకు ఉండదని ఈ కేసులో హైకోర్టు న్యాయమూర్తి స్పష్టం చేశారు.కుటుంబంలో మహిళల ప్రాముఖ్యత తెలుపుతూ మనుస్మృతిలో పేర్కొన్న విషయాల్ని న్యాయమూర్తి తన తీర్పులో ప్రస్తావించడం గమనార్హం అని హరి అశోక్‌కుమార్ హైకోర్టు తీర్పును సీనియర్ సిటిజెన్స్ సమాచారం కోసం వివరించారు.

## గంభీరావుపేటలో భారత్ వికసిత్ సంకల్ప యాత్ర



గంభీరావుపేట, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై గంభీరావుపేట మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం భారత్ వికసిత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వీడియో ద్వారా ప్రదర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ఎంత మందికి లబ్ది చేకూరి మరేంత మంది అర్హులు ఉన్నారో తెలుసుకోవడమే వికసిత్ యాత్ర ముఖ్యఉద్దేశ్యమన్నారు. డ్రోన్ ఆధారిత పిచికారితో తక్కువ సమయంలో పిచికారి చేసి పంట చీడలను అరికట్టే విధానాన్ని వివరించారు. కేంద్ర ప్రభుత్వం సమర్ద్ కార్యక్రమం ద్వారా మహిళలకు కల్పిస్తున్న వివిధ రకాల శిక్షణలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భారత్ వికసిత్ సంకల్ప పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, ఎంపీఒ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి శిరీష, మహిపాల్, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు దేవసాని కృష్ణ, పత్తి స్వామిరాజ్, కిషన్‌రావు, కోడె రమేష్, సర్వోత్తమ్, కుశిగుంపుల రవిగౌడ్, అన్వర్‌లతో పాటు ఏఎన్ఎంలు, అంగన్‌వాడి టీచర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బూత్‌లెవల్ సమావేశానికి తరలిన మండల కాంగ్రెస్ శ్రేణులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



లోకసభ ఎన్నికలు సమీపిస్తుండడంతో హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో తలపెట్టిన బూత్‌లెవల్ సమావేశానికి గంభీరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు గురువారం తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ అధ్యక్షతన మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నినాదాలతో సమావేశానికి తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు మైక్ సిస్టం బహుకరణ

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండలం దోనూర్ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ధర్మపురికి చెందిన మధు మహతి తన తల్లిదండ్రులైన నారంభట్ల రాజేశ్వరి,మధుసూదన్‌ల జ్ఞాపకార్థం తన భర్త మధు విశ్వనాథ్ సహకారంతో రూ.20 వేల విలువగల మైక్ సిస్టంను గురువారం బహుకరించారు.అలాగే పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ వినియోగం కోసం దోనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగ నర్సింహులు రూ.8 వేలు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతాలక్ష్మి,ఉపసర్పంచ్ మధుకర్,పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## యాచకులకు చీరల పంపిణీ



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం జగిత్యాలలో గురువారం పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సాయిబాబా ఆలయ కార్యదర్శి ఎలుగందుల సత్యనారాయణ ఆలయ ముందుగల యాచకులకు చీరలు పంపిణీ చేశారు.ప్రతి పౌర్ణమిని పురస్కరించుకొని ఒకసేవ కార్యక్రమాన్ని బాబా దయవల్ల నిర్వహిస్తానని సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ నాగుల కిషన్‌గౌడ్,ఒద్దినేని పురుషోత్తంరావు,అయిల్నేని రాంకిషన్‌రావు,కళాశ్రీ అధినేత గుండేటి రాజు,ఆలయ పూజారులు సౌమిత్రి వేణు మాధవాచార్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



గంభీరావుపేట, ప్రభాతవార్త:

జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని తహసీల్దార్ కార్యాలయం, మేజర్ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. దేశ రాజకీయ సుస్థిరతను, ఆర్థిక సమగ్రతను కాపాడుటలో ఓటు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ లగిశెట్టి భూపతి, సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీలతో పాటు ఆయా శాఖల సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, మహిళాసంఘ విఓలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ వికసిత్ సంకల్ప యాత్ర

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లిలో జరిగినటువంటి భారత్ వికసిత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించే పలు రకాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఏర్పాటు చేసినటువంటి డిజిటల్ స్క్రీన్ మీద చూపించడం జరిగింది.ఇట్టికార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాల ప్రయోజనాల గురించి ప్రస్తావిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇందులో గ్రామ ప్రథమ పౌరుడు మారం జలేందర్‌రెడ్డి,ఉపసర్పంచ్ సతీష్,వార్డు మెంబర్ సతీష్,కొత్తపేట గ్రామసర్పంచ్ కొమ్ము రాంబాబు,బిజెపి మండల అధ్యక్షులు రావు హన్మంతరావు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మంచికట్ల రవి,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



# కక్ష సాధింపు చర్యలు సరికాదు..అక్రమ కేసులు పెడితే సహించేది లేదు

**బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ఓర్వలేక కార్యకర్తలపై అక్రమ కేసులు**

**జగిత్యాల జైలులో ఉన్న బిఆర్ఎస్ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ రాజ్యమా లేదా ఖాకీల రాజ్యమా అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు.తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తే సహించేదే లేదని, చూస్తూ ఊరుకోబోమని పేర్కొన్నారు.కాంగ్రెస్‌పార్టీ పెట్టిన అక్రమ కేసులు ఎదుర్కొంటు అరెస్టయి జగిత్యాల సబ్‌జైలులో ఉన్న బిఆర్ఎస్ నేత, హబ్సీపూర్ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డిని ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు.ఎమ్మెల్సీ కవిత వెంట జగిత్యాల జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బిఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, కల్వకుంట్ల సంజయ్‌కుమార్, బిఆర్ఎస్‌పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంస్థ గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్ ఉన్నారు.అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హాయంలో ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానంతో ప్రజలను పువ్వుల్లో పెట్టుకొని చూసుకున్నామని, ఏ పార్టీ కార్యకర్తలపై అయినా తాము రాజకీయంగా పోరాటం చేశాము తప్పా చట్టాన్ని, పోలీసులను వాడుకొని ఇలా కక్షపూరితంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు.ఇది కాంగ్రెస్ రాజ్యమా, ఖాకీల రాజ్యమా అన్నట్లు రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఉన్నదని తెలిపారు.ప్రతి నియోజకవర్గంలోనూ కాంగ్రెస్‌పార్టీ కక్షపూరిత వైఖరిని ప్రదర్శిస్తోందని మండిపడ్డారు.ఇటువంటి వైఖరి ఎక్కువ రోజులు నిలబడదని, ప్రజలు తిరగబడుతారని స్పష్టం చేశారు.అమలు సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ ప్రజలు కోసం పనిచేస్తూ హామీల అమలుకు ప్రయత్నం చేయాలని సూచించారు.యూనివర్సిటీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థినులను మహిళా పోలీసులు జుట్టుపట్టి లాగి పడగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో గతంలో ఎప్పుడూ పోలీసులు ఈ రకంగా వ్యహరించలేదని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఒరవడి ప్రారంభమైందని ఇలాంటి అధికారం పోలీసులకు ఇచ్చి ఇది కాంగ్రెస్ రాజ్యమా లేదా ఖాకీల రాజ్యమా అన్నట్లు చేస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు.ఉద్యమాలు, పోరాటాలు చేసి వచ్చిన బిఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఇదే ఖాకీల మీద, కాంగ్రెస్‌పార్టీ మీద ఉద్యమాల చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము.కాబట్టి అదే స్ఫూర్తితో ముందుకెళ్దామని అన్నారు.అంతిమంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ కవిత వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ కౌన్సిలర్లు అడ్వాల జ్యోతి లక్ష్మణ్, పంబాల రాము, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## గిరిజన పాఠశాలలకు సరఫరా చేసే ఆహార పదార్థాలపై పరిశీలన

**-పరిశీలన చేసిన డీడీ మణెమ్మ**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ పాఠశాలలు/హాస్టల్ విద్యార్థులకు కావాల్సిన పప్పు దినుసులు, నూనె, పిండి, పల్లీలు, జిలకర్ర, సుగంధ ద్రవ్యములు, మొదలగు అలంకరణ వస్తువులకు సంబంధించిన అన్ని రకాల పదార్థాల శాంపిల్స్‌ను గురువారం భద్రాచలం జీసీసీ డీఎం బోడా దావీద్ ఆధ్వర్యంలో ఐటిడిఏ కార్యాలయంలో డీడీ మణెమ్మ పరిశీలించారు. నాణ్యమైన వాటిని నిర్ధారించి విద్యార్థులకు పాఠశాలలకు, హాస్టల్‌లకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాచలం,



మహబూబాబాద్‌ల ట్రైబల్ వెల్ఫేర్ డీడీలు, భద్రాచలం డీఎం జీసీసీ, ఏటీడీవోలు, జేసీసీ మేనేజర్, జీసీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు వజ్రాయుధం

**- అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి**

**- జాతీయ ఓటర్ల దినోత్సవంలో కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, జనవరి 25 – ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు వజ్రాయుధమని అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు ఎలాంటిప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీలో పాల్గొని బెలూన్లను ఎగురవేసి జెండాఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల్లో పారదర్శకంగా వినియోగించుకొని



సుపరిపాలన అందించే వారిని ఎన్నుకుంటారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యం సాధించిన తర్వాత భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతీ 5 సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. అనంతరం జరిగిన ముగ్గుల పోటీలను తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో శిరీష, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, డీటీ అహ్మద్ పాషా పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## గణతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, జనవరి 25 – ప్రభాతవార్త:**

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రతి మైదానంలో జాతీయ పతాకావిష్కరణ ఉంటుందని, అనంతరం పోలీసులు గౌరవ వందనం, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగం, తదుపరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడం, తర్వాత ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలన, అసెట్స్ పంపిణీ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయంలోగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని అన్నారు.

## జిల్లా పూర్వ ఎస్పీకి బెస్టు పెర్ఫార్మెన్స్ అవార్డు



**కొత్తగూడెం క్రైం, జనవరి 25 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులను నిర్వర్తించినందుకు గాను గౌరవ రాష్ట్ర గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా జిల్లా పూర్వ ఎస్పీ డాక్టర్ వినీత్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును అందుకున్నారు. మావోయిస్టు ప్రభావిత జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా జరిగేలా భద్రత చర్యలు చేపట్టి నందుకు గాను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆయన ఈ అవా ర్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బెస్టు పెర్ఫార్మెన్స్ అవార్డు అం దు కున్న ఎస్పీ వినీత్‌కు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజుఅభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన సదస్సు

**భద్రాచలం ప్రభాతవార్త:**

భద్రాచలం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఆర్డీవో ఎం. మంగీలాల్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.మంగీలాల్ మాట్లాడుతూ ..ఎమ్మెల్సీ ఓటు నమోదు దరఖాస్తు కొరకు ఆఖరి తేదీ 6 ఫిబ్రవరి 2024 గాను అందరూ పట్టభద్రులు నమోదు చేసుకొని ఎమ్మెల్సీ ఎలక్షన్ నందు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గతంలో ఓటు హక్కు ఉన్న వారు కూడా మరల తమ ఓటు హక్కు కొరకు ఫామ్ 18 నమూనాలో దరఖాస్తు చేసుకోగలరని, దీనికి ఓటర్ కార్డు, డ్గ్రీ ఉత్తీర్ణత సర్టిఫికెట్ జతచేయవలేనని, 1.11.2020 తేదీ లోపు డిగ్రీ ఉత్తీర్ణులు అయిన వారు అర్హులుగా పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులు నియమించబడ్డారని తెలిపారు. భద్రాచలం మండల ప్రత్యేక అధికారులుగా డివిజన్ పరిపాలన అధికారి భద్రాచలం, నాయిబ్ తహసిల్దార్(ఎలక్షన్) భద్రాచలంగా ఉన్నారని తెలిపారు. ఈ మీటింగ్‌లో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలములకు సంబ ంధించిన ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సమ్మయ్య, తహ సిల్దార్ శ్రీనివాస్, డివిజన్ పరిపాలన అధికారి రాజారావు, నాయిబ్ తహ సిల్దార్(ఎలక్షన్) మణీధర్, సిబ్బంది రమేష్, రామ్ నాయక్ పాల్గొన్నారు.



# ప్రజల ముందు అవినీతి నిరూపించాలి

## అవినీతి పరులు ఎవరనేది ప్రజలకు తెలుసు

## వ్యక్తి గత ఆరోపణలు మానుకోవాలి: సర్పంచ్ వెన్నమనేని వంశీరావు





**కోనరావుపేట,ప్రభాతవార్త:**
వ్యకిగత ఆరోపణలు మానుకోని,ప్రజల ముందు అవినీతి నిరూపించాలనీ సర్పంచ్ వెన్నమనేని వంశీరావు అన్నారు. గురువారం కోనరావుపేట మండలం మర్తన్‌పేట గ్రామ పంచాయతీ కార్యాలయం అవరణలో గ్రామస్తులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ తిరుపతి వ్యక్తి గత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం తిరుపతికి రూ.5 లక్షల అప్పు ఉన్నదనీ,తప్పుడు ప్రచారం చేస్తున్నాడనీ, అప్పే ఉంటే డిసెంబర్ 12న రూ.35వేల 418లు ఎలా ఎస్టీవోల 13వ ఫైనాన్స్ నిధులు జమా చేస్తాడని ఆరోపించారు. తన పదవి కాలంలో ఈజీఎస్‌లో అవినీతికి పాల్పడడమేకాకుండా నర్సరీకి చెందిన వాటర్ ట్యాంక్‌లను ఇప్పటికి తన పొలం వద్ద పెట్టుకున్నాడని అన్నారు.ప్రభుత్వ పాఠశాలకు చెందిన కర్రను తన పొలం వద్దనే పెట్టుకోవడం అవినీతికాద అని ప్రశ్నించాడు. అదేవిధంగా ఆసరా పింఛన్‌లో పలు అవకతవకలు పాల్పడ్డాడని, గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోతే, తాను సర్పంచ్‌గా బాధ్యతలు చెప్పట్టిన తర్వాత రూ.2.20 లక్షల జీతాలు చెల్లించడం జరిగిందన్నారు. ఇంటి పర్మిషన్‌ల పేరిట లబ్ధిదారుల వద్ద పైసల్ వసూల్ చేసి, ఎస్టీవోల జమా చేయలేదన్నారు. ఈజీఎస్ పనుల్లో భాగంగా మొక్కలకు కొట్టిన వాటర్ ట్యాంక్ పేరిట లక్షల్లో వరకు బిల్లులు కాజేశారని అన్నారు. ఇంకా చెప్పుకుంటే పోతే ఎన్నో అవినితీ ఆరోపణలు ఉన్నాయన్నారు. ప్రజల మధ్యకు వస్తే ఎవరు అవినీతి చేశారో ప్రజలే బుద్ధి చెబుతరాని అన్నారు. ఇప్పటికైనా వ్యక్తి గత ఆరోపణలు చేసి, గ్రామం విలువ తీయకుండా, అభివృద్ధిలో పాలుపంచుకోవాలని,లేని పక్షంలో రానున్న ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.. రేషన్ డీలర్‌గా ఉన్నప్పటికి, ప్రత్యేక్ష ఎన్నికల్లో పోటీ చేసే ఆవకాశం ప్రభుత్వంతో పాటు ఎన్నికల కమీషన్ కల్పించిందన్నారు. అనంతరం తిరుపతి చేసిన పలు అవినీతి పనులను గ్రామస్తులకు విలేకర్లకు వివరించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌లు రామచంద్రం,రాజిరెడ్డి, ఉపసర్పంచ్ పర్శరాములు,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు వంద మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

## తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావు





**కోనరావుపేట,ప్రభాతవార్త:**
ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావు సూచించారు. గురువారం కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయం అవరణలో జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకోని సీనియర్ సిటిజన్‌కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యంగం మనకు ఇచ్చిన ఓటు హక్కు, వజ్రాయుధం లాంటిదన్నారు.అలాంటి ఓటును వినియోగించుకోకపోతే, రాజ్యంగాన్ని అవమానించినట్లేనని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. అర్హులైనా ఓటర్లు దగ్గరలో ఉన్న పోలింగ్ కేంద్రాలో యువతి,యువకులు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.అంతకుముందు రెవెన్యూ సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞతను తహసీల్దార్ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలం లక్కారం గ్రామంలో కంప మోహన్ దేవలత కూతురు నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ వేడుకలో ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొని చిన్నారిని అభినందించారు. కార్యక్రమంలో ఆయన వెంట ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, మచ్చుపేట సర్పంచ్ మేడగోని సతీష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు గోడేటి హరీష్, సీనియర్ నాయకులు దశరథం రాంబాబు, తాళ్ళపల్లి చంద్రమౌళి గౌడ్, మాదాసి రాజయ్య, దేవరకొండ నాగరాజు, ఐ.రాజు, గాదనే వీణ కుమార్, దూరి శ్రీనివాస్, గాదనివేన ఓంకార్, మాదాసి శ్రీకాంత్ తదితరులున్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం



**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని తహశీల్దార్ బి.రాజేశ్వరీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్థానిక అధికారులతో కలిసి ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ సిటిజన్‌లను సత్కరించారు.

# తెలంగాణ కాంగ్రెస్ బూత్ లీడర్స్ కన్వెన్షన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:**
హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా నిర్వహిస్తున్న బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ శిబిరానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రామగుండం నియోజక వర్గం నుంచి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజంట్లు, బూత్ లీడర్స్, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి గెస్ట్‌హౌస్ నూతన కమిటీ ఎన్నిక



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని బి గెస్ట్‌హౌస్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీసమావేశం భూమయ్య అధ్యక్షతన జరిగింది. గురువారం జరిగిన ఈ సమావేశంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ఎ.గౌస్, శనిగల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బి.సూరి బాబు, సహాయ కార్యదర్శిగా జయమ్మ, ఆర్గనైజర్‌గా ఎం.రవీందర్, డెలిగేట్‌లుగా టి.లత, తోకల రాజేష్, ఎ.లక్ష్మణ్, హబీబ్, హనుమమ్మ, తిరుపతమ్మ, సురేష్, సాగర్, శ్రావణ్, రాజు, మల్లేశ్వరీ, అనుమమ్మ, స్వరూప, సిహెచ్.చారిలు ఎన్నికయ్యారని వారు పేర్కొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**రుద్రంగి ప్రభాతవార్త :**
జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా రుద్రంగి మండల కేందంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కృష్ణవేణి పాఠశాలల్లో ఓటు హక్కుపై అధికారులు, ఉపాధ్యాయలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండల కేందంలోని జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి తాసీల్దార్ శ్రీలత ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులతో నమున ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పిన్సిపాల్ హరినాథ్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థులకు ఓటు యొక్క విలువ తెలుస్తుందని, భవిష్యత్తులో విద్యార్థులకు ఓటు హక్కు వచ్చిన తరువాత ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జమ్మికుంట మున్సిపాలిటీపై మరోసారి బిఆర్ఎస్ పార్టీ జెండా రెపరెపలు

**- 28మంది కౌన్సిలర్లకు చేతులెత్తి దండం పెట్టిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో గురువారం అధికారులు ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మాణం వీగిపోయింది. దీనితో జమ్మికుంట మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జెండా రెపరెపలాడిందని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి జమ్మికుంటలోని మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దారని కౌశిక్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రైతుబంధు, కళ్యాణలక్ష్మి, దళితబంధు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసిన గొప్ప నాయకుడని అన్నారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలకు, గ్రామపంచాయితీలకు అభివృద్ధిలో ఎన్నో పథకాలు వచ్చాయని ఆయన గుర్తు చేసారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడక్కడ అవిశ్వాసాలకు పురికొల్పోతున్నారని, అది సరైన పద్ధతి కాదన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో అవిశ్వాసానికి ఒకరిద్దరు కారణం అయ్యారని, అయినప్పటికి కౌన్సిలర్లంతా ఏకతాటిపై ఉండి, అవిశ్వాసం వీగేలా చేసారని, వారికి కృతజ్ఞతతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేతులెత్తి దండం పెట్టారు. అవిశ్వాసం వీగడానికి సహకరించిన కౌన్సిలర్లకు తాను ఎప్పటికి అండగా ఉంటానని కౌశిక్‌రెడ్డి అభయం ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఇలాంటి కుటిల రాజకీయాలు మానుకొని, ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చడం కోసం దృష్టి సారించాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలంతా ఈ నెల నుండి కరెంట్ బిల్లులు కట్టవద్దన్నారు. 200యూనిట్ల లోపు ఉన్న వారేవరు కరెంట్ బిల్లులు కట్టడం అవసరంలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు క్యాబినేట్ మంత్రి స్వయంగా చెప్పిన విషయాన్ని స్వయంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. ఎన్నికల సందర్భంగా డిసెంబర్ 9వ తేదిన 2లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, రైతులంతా ఎదురుచూస్తున్నారని, వెంటనే రుణమాఫీ చేయాలని కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలకు ఒడిగడుతున్నారని, ప్రభుత్వ కార్యాలయాలపై పేర్లు మార్చినంత మాత్రాన కేసిఆర్‌ను ప్రజల గుండెల్లో నుండి దూరం చేయలేరని కౌశిక్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌ను బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అద్భుతంగా నిర్మించడం జరిగిందని, ఆనాడు పెట్టిన పేరును తొలగించి, తిరిగి పాత పేరును పెట్టడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. రాష్ట్రంలో బాధ్యతగల హోదాలో ఉన్న మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రైతుబంధు అడిగితే.. చెప్పుతో కొడతానని అనడం బాధకరమన్నారు. ఇప్పటికైన మంత్రులు మాట జారకుడదని కౌశిక్‌రెడ్డి హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపిపిలు పావని వెంకటేష్, ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జమ్మికుంట పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ పొల్నేని సత్యనారయణరావు, సీనియర్ నాయకులు పొల్సాని సమ్మారావు, పొల్సాని మనోహర్‌రావు, లింగారావులతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ పర్ మెరిటోరియస్ సర్వీస్‌కి

**- ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య**

**- అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త :** గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చందద్రయ్య భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ పర్ మెరిటోరియస్ సర్వీస్‌కి ఎంపిక చేసినట్లు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌కు అదనపు ఎస్పీ చంద్రయ్య ఎంపిక కావడంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అభినందనలు తెలిపారు. ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన చంద్రయ్య 1991 సంవత్సరంలో ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరి శిక్షణ అనంతరం ఎస్ఐగా తొలిసారిగా వరంగల్ జిల్లా కొత్తగూడ పోలీస్ స్టేషన్‌లో భాద్యతలు చేపట్టారు. వరంగల్‌లో పలు పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహించారు. అనంతరం 2007 లో ఇన్స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించి వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో తీవ్రవాద ప్రబావిత ప్రాంతాల్లో పని చేశారు. 2017లో డిఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించి రామగుండం కమిషనరేట్‌లో క్రైం ఎసిపిగా, హన్మకొండ సైబరాబాద్‌లోలో ఎసిపి క్యాడర్‌లో పని చేశారు. అనంతరం కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో పని చేశారు. అదే సమయంలో 2021లో అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది రాజన్న సిరిసిల్ల అదనపు ఎస్పీగా గత రెండు సంవత్సరాలుగా పని చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు సేవ పథకం, ఉత్తమ సేవా పథకాలను అందించడం జరిగింది. 34 సంవత్సరాల సుదీర్ఘ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ పర్ మెరిటోరియస్ సర్వీస్ మెడల్‌కి గణతంత్ర వేడుకల సందర్భంగా ఎంపిక చేసింది.

# సెక్యూరిటీ విభాగం డిస్ట్రిబ్యూషన్ పాయింట్ గదులను ప్రారంభించిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో నూతనంగా నిర్మించిన సెక్యూరిటీ విభాగం డిస్ట్రిబ్యూషన్ పాయింట్ గదుల ప్రారంభోత్సవం గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి, ప్రారంభించారు. 16లక్షల రూపాయల ఖర్చుతో అన్ని సౌకర్యాలతో సెక్యూరిటీ విభాగం డిస్ట్రిబ్యూషన్ పాయింట్ గదునుల నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ సదుపాయాలను ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని, సింగరేణి ఆస్తులను కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, యుఎంటిఐ ఎస్సీ హుస్సేన్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఎంవిటిసి మెనేజర్ శ్రీ రంగారెడ్డి, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, జెఇ సివిల్ రాధాకృష్ణ, ఏఐటియుసి ప్రకాష్, అన్నారావు, జూనియర్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఏఐటియుసి సెక్యూరిటీ విభాగం ఫిట్ సెక్రటరీ ఎ.నర్సయ్య, సెక్యూరిటీ సిబ్బంది తదితరులున్నారు.

# అన్ని పథకాలు అమలు చేస్తాం

**- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం**

**పార్లమెంట్ ఎన్నికల అనంతరం టిఆర్ఎస్‌పార్టీ ఉండదు**

**రాష్ట్రానికి 40 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చాం**

**రాష్ట్రస్థాయిలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సేవలు అవసరం**

**119 నియోజకవర్గాలలో జీవన్‌రెడ్డి లాంటి ప్రజా సేవకుడు లేడు**

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని ఇందులో ఎవరికీ ఎలాంటి అనుమానం ఉండకూడదని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో పొన్నాల గార్డెన్‌లో ఐటీ శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి బిఆర్ఎస్ పార్టీ నీళ్ల నియామకాలు,నిధుల పేరిట లక్షల కోట్లు దోచుకొని అప్పుల పాలు చేసిందన్నారు.కొత్త సంవత్సరం కాలంలో ఉద్యోగ నియమకాలు లేవని పేర్కొన్నారు.మొన్న జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి తూచా తప్పకుండా అమలు చేస్తామని పేర్కొన్నారు.ఈ ఐదు సంవత్సరాల్లో ప్రజలకు వారి మనషులు దోచుకుని ఎక్కువ సేవ చేయడానికి ప్రయత్నిస్తామన్నారు.తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చామని నిరుద్యోగులకు అనేక ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు ఒకటి లేదా రెండు సీట్లు మాత్రమే వస్తాయని అనంతరం పార్టీ కనుమరుగు అవుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో జీవన్‌రెడ్డి లాంటి ప్రజానాయకుడు లేదని ప్రతిరోజు ప్రజాసేవయే తన లక్ష్యమని జీవన్‌రెడ్డి అనుభవం అన్ని వాటిపై రైతాంగంపై తనకు తెలుసని తన సేవలు మంచి హోదాతో రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకుంటుందన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో మిషన్ భగీరథ ప్రాజెక్టు కమీషన్లతో డబ్బులు దండుకున్నారని రాష్ట్రం అప్పుల పాలు చేశారని మండిపడ్డారు.ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాసేవ చేయడం ప్రభుత్వ పథకాలు అర్హులకు అందే విధంగా కృషి చేస్తామని జీవన్‌రెడ్డి మంత్రి కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని రాష్ట్రం సాధించాక విద్యార్థులకు రైతులకు ఉద్యోగులకు నిరుద్యోగులకు ఎలాంటి కోరికలు గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమం ధ్యేయంగా ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు ప్రజలు అన్ని రకాల సంతోషంగా ఉండే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నరసింహరావు, జగిత్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తమోహన్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు బండ శంకర్, గిరి నాగభూషణం, జిల్లా మహిళా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మందయ్య, నాయకులు రాజేంధర్, మన్సూర్ జగదీశ్వర్, దేవేంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

**- జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ అధికారులు,డిపివో సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతోమన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేఛ్చాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని మతం,జాతీ,వర్గం ,భాష, ఎటువంటి ఒత్తిడులు ప్రభావితం కాకుండా ఎన్నికలో ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవడం చాలా ముఖ్యమని అందులో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవడం తమ బాధ్యతగా భావించాలని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం అని ఓటు హక్కు విలువ ప్రతి ఒక్కరు గుర్తించి దాన్ని సరైన విధంగా ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు (ఎఆర్) భీమ్‌రావు,జనార్థన్‌రెడ్డి,ఎఓ అమర్నాథ్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఆరైలు జానీమియా,రామకృష్ణ వేణు,ఆర్ఎస్సైలు, డిపివో, సాయుధ దళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** స్థానిక జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న 75వ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లును సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. అంరంగ వైభవంగావేడుకలను నిర్వహిచడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేడుకలను విజయవంతం చేయడంలో ప్రతీ ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అన్ని గనులు, డిపార్ట్‌మెంట్ల ఉన్నతాధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఎజిఎం పర్సనల్ సిహెచ్. లక్ష్మినారాయణ, డిజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఎన్విరాన్‌మెంట్ అధికకారి ఆంజనేయ ప్రసాద్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర పిఓ బంగారు సారంగపాణి, డివైఎస్ఈ వసంత్ కుమార్, ఇతర అధికారులున్నారు.



# పట్టణ, గ్రామీణాభివృద్ధిలో అగ్రభాగాన నిలుస్తున్న కరీంనగర్ జిల్లా

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్, ప్రభాతవార్త:** మౌళిక వసతుల కల్పనతో పట్టణ, గ్రామీణాభివృద్ధిలో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 32 మంది కేంద్ర ప్రభుత్వ మిలటరి ఇంజనీరింగ్ సర్వీస్ శిక్షణ అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ శిక్షణ అధికారులు జనవరి 20 నుండి 25 వరకు కరీంనగర్ జిల్లా గ్రామ సందర్శనను ముగించుకొన్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న కరీంనగర్ జిల్లాలో శిక్షణ తీసుకోవడం ఎంతో ఉపయోగపడుతుందని, ఇక్కడ అనేక వనరులు ఉన్నాయని తెలిపారు. విద్యా, వైద్య, వ్యవసాయ రంగంలో అగ్రగామిగా ఉంటు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాల కనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ కరీంనగర్ జిల్లా అగ్రబాగాన నిలుస్తుందని తెలిపారు. ఆహారం, మంచినీరు, ప్రకృతివనాలు, వైకుంఠదామాలు మొదలగు పనులతో అభివృద్ధిని సాధించిందని వివరించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 32 శిక్షణార్థులు మాట్లాడుతూ.. జిల్లాలోని నాగులమల్యాల, రుక్మాపూర్, వెలిచాల, మదురానగర్, అన్నారం గ్రామాల్లో పర్యటించడం జరిగిందని, గ్రామంలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో మంచి మార్పులను తీసుకువచ్చారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జడ్పీ సీఈఓ పవన్ కుమార్, ఆర్‌టిఎం శ్రీనివాస్, 32 మంది శిక్షణ అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ఆఫ్ ఎక్సలెన్స్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైని టాట్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో ప్రశంసనీయమైన ఫలితాలు సాధించడంతో గురువారం కళాశాల ఆవరణలో విద్యార్థుల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్యఅతిగా హాజరైన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వీ.నరేందర్‌రెడ్డి మట్లాడుతూ.. ఆంగ్ల భాషకు ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపున్నదని, పలు పోటీ పరీక్షల విజయాలలో కీలకంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఆంగ్లం ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాలను సునాయసంగా ఉపయోగించవచ్చని, పలు సంస్థల్లో చాలా సులభంగా నిర్వర్తించగలుగుతామని తెలిపారు. ఆంగ్ల భాషకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉండడం వలన ఉపాధి అవకాశాలు అత్యధికంగా ఉండడమే పెద్ద మొత్తం జీవితాలలో ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించవచ్చునని గుర్తు చేశారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన ఎస్‌ఓఎఫ్ వారు నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో పాఠశాలకు చెందినటువంటి బి.శ్రేయాన్స్ 1వ తరగతి, ఎండి.ఆయానుద్దిన్, ఎండి.ఫరహనుద్దిన్, టి.విఘ్నేశ్వర సాయి, హైమద్



2వ తరగతి తదితర విద్యార్థులు గోల్డ్‌మెడల్స్ ఆఫ్ ఎక్సలెన్స్, ప్రశంసా పత్రాలను గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్‌లో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధ్యాపకుల కాంట్రాక్టు సర్వీసును పరిగణంలోకి తీసుకోవాలి

- టీజీజేఎల్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు డా: వసుకుల శ్రీనివాస్

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళశాలలో క్రమబద్ధీకరించబడిన అధ్యాపకులకు అనేక సమస్యలు ఉన్నాయని, గతంలో వివిధ శాఖలలో రెగ్యులర్ అయిన ఉద్యోగుల సర్వీసును పరిగణంలోకి తీసుకున్నారని, అదే విధంగా జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల కాంట్రాక్టు సర్వీసును కూడా పరిగణలోకి తీసుకోవాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 రాష్ట్ర అధ్యక్షుడు డా: వసుకుల శ్రీనివాస్ చిగురుమామిడిలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విచ్చేసిన వీరు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి పోరాటాలే ఏకైక మార్గమని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే ఐక్య పోరాటాలు చేయాల్సిన ఉందని శ్రీనివాస్ అన్నారు. అనంతరం 2024 నూతన సంవత్సర యూనియన్



క్యాలండర్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఇల్లెందుల సంపత్‌కుమార్, అధ్యాపకులు హర్షం జనార్ధన్, మహేందర్, కృష్ణమోహన్, గోవర్ధన్ రెడ్డి, రవికుమార్, అనిత, మమత, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# హరి అశోక్‌కుమార్‌కు కలెక్టర్‌చే విశిష్ట సేవల పురస్కారం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషన చేతుల మీదుగా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ విశిష్ట సేవల పురస్కారం అందుకున్నారు.గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలో కలెక్టర్ సూచనల మేరకు 80 ఏళ్ల సీనియర్ సిటిజెన్స్ ఇంటి నుంచే ఓటు వేయడానికి ఇంటింటా అవగాహన కల్పించడం,వారి నుంచి ఓటు వేసేందుకు ధరఖాస్తులు తహశీల్దార్ కార్యాలయాల్లో సమర్పించడం వంటి ఓటర్ల అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా తాను,తమ కమిటీ ప్రతినిదులతో చేయించడంతో హరి అశోక్‌కుమార్‌ను విశిష్ట సేవల పురస్కారం కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు, బిఎస్ లత,(రెవెన్యూ), టిఎస్ దివాకర్,(స్థానిక సంస్థలు) జగిత్యాల, ఆర్డీవో నర్సింహమూర్తి,స్వీప్ ఎన్నికల అధికారి లక్ష్మినారాయణ,జి



కరీంనగర్ వార్త

# దత్తత చట్టబద్ధంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో శిశు గృహలో ఉన్న నాలుగు నెలల బాలికను మహిళా శిశు సంక్షేమ ద్వారా దత్తత పొందిన చెన్నై చెందిన తల్లిదండ్రులకు బాలికకు సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా దత్తత చట్ట ప్రకారం తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ శాంత, శిశు గృహ మేనేజర్ తేజస్వీ, రాజ్‌కుమార్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ చేతుల మీదుగా

# విద్యార్థులకు బహుమతి ప్రధానం



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్టపై అద్భుతమైన చిత్రాలు గీసిన విద్యార్థులకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ బహుమతులు అందజేశారు. తెలంగాణ ఆర్ట్, ఫిజికల్ అండ్ వర్క్ ఎడ్యుకేషన్ సొసైటీ(టీఏపీవెటా) ఆధ్వరనంయలో ఇటీవల సంక్రాంతి, అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని చిత్రలేఖన పోటీలు నిర్వహించింది. వందలాది మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. అందులో గెలుపొందిన విద్యార్థులకు గురువారం బండి సంజయ్ చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అందులో భాగంగా మెమెంటో, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి బండి సంజయ్ ఫోటోలు దిగారు.

## మండల ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ అధ్యక్షుడిగా సమ్మిరెడ్డి



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు గురువారం రోజున ఏర్పాటుచేసుకున్న ప్రత్యేక సమావేశంలో మండల నూతన కమిటీనీ ట్రస్మా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా కొంపెల్లి సమ్మిరెడ్డి, (డార్విన్ స్కూల్) జనరల్ సెక్రటరీగా అప్పాల సమ్మయ్య, (ఆక్స్ ఫర్డ్ స్కూల్) కోశాధికారిగా కంది సంధ్య, (విస్‌డం స్కూల్ బొమ్మనపల్లి) జాయింట్ సెక్రటరీగా ఏదులాపురం సతీష్, (బటర్‌ఫ్లై స్కూల్ రేకొండ) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు తలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సమ్మిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ట్రస్మా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజకీయ కుట్రవల్లనే.. సక్సెస్ కాలేకపోయాం..

## నైతికంగా విజయంమాదే.. తిరుగుబాటు కౌన్సిలర్ మల్లయ్య



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో రోజురోజుకు పెరిగిపోతున్న రాజకీయ ఒంటెద్దు పోకడలు భరించలేకనే.. 20మంది కౌన్సిలర్లం సమాలోచనలు చేసి మున్సిపాలిటీలో చైర్మన్ రాజేశ్వర్‌రావుపై అవిశ్వాసానికి శ్రీకారం చుట్టామని, ఈ రోజు గురువారం అవిశ్వాస కార్యక్రమానికి హజరుకాలేకపోయాం.. రాజకీయ కుట్రల వల్లనే సక్సెస్ కాలేకపోయామని, నైతిక విజయం మాదేనని తిరుగుబాటు 23వ వార్డు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య విలేకరులకు పంపిన ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయంగా అవిశ్వాసం పెట్టి అందులో నెగ్గడానికి 20మంది సంతకాలు పెట్టిన తీర్మాణాన్ని జిల్లా డిఆర్‌వోకు అందజేయడం జరిగిందని, మా 20మంది సభ్యుల నుండి నలుగురిని బలవంతంగా చైర్మన్ వర్గం తీసుకెళ్లారని, ఆనాటి నుండి ఎవరి రాజకీయ క్యాంపులో వారు సభ్యులను కాపాడుకోవడం జరిగిందన్నారు. టుథైర్డ్ మెజార్టీలో 21మంది సభ్యులు హజరుకావల్సి ఉండగా, కేవలం 16మందిమే ఉండడంతో హాజరుకాలేకపోయామని, వారి రాజకీయ కుట్రలకు బలయ్యామని పొనగంటి మల్లయ్య తన ప్రకటనలో వాపోయారు. అయిన తామంతా ఐకమత్యంగా ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల సహాకారంతో పట్టణ అభివృద్ధికి కృషిచేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటామని మల్లయ్య పేర్కొన్నారు. 26 రోజులుగా జరిగిన ప్రత్యేక్ష సంఘటనలను ప్రజలు ఎప్పటికప్పుడు కల్లకు కట్టినట్టుగా చూస్తున్నారని ఈరోజు అవిశ్వాస తీర్మాణానికి సంఖ్య బలం లేకపోవడం మూలంగానే హజరుకాలేకపోయామని మల్లయ్య, తన తోటి కౌన్సిలర్లు విచార వ్యక్తం చేసారు.

## ప్రణవ్ నాయకత్వంలో పిసిసి సమావేశానికి తరలివెళ్లిన 200మంది బూత్ కమిటీ సభ్యులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
కొద్ది రోజుల జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించవల్సిన విధివిధానాలపై హైద్రాబాద్ ఎల్బీ స్టేడియంలో పిసిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్ లెవల్ కమిటీల సభ్యులకు శిక్షణ కార్యక్రమం జరగనున్నడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల నుండి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వార్డు ఇంచార్జిలుగా వ్యవహరించిన నాయకులను ఈ సమావేశానికి తీసుకెళ్లారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖార్గే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఒడితల ప్రణవ్‌బాబు పేర్కొన్నారు. బూత్‌స్థాయిలలో గత ఎన్నికలలో పనిచేసిన సుమారు 200మంది బూత్‌స్థాయి సభ్యులను ఈ సమావేశానికి తీసుకెళ్తున్నట్లు ప్రణవ్‌బాబు పేర్కొన్నారు. అన్ని మండల పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులతో పాటు సీనియర్ కాంగ్రెస్ నేతలు కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, యండి సలీం, యగ్గని శ్రీనివాస్, చిన్నింటి నాగేంద్ర, పోతుల శ్రీనివాస్‌తో పాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు హైద్రాబాద్‌కు తరలివెళ్లారు.



# రైతులకు అవగాహన సదస్సు

**ముత్తారం, ప్రభాతవార్త.**
నాబార్డ్ సహకారంతో వెలుగు రేఖ గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్వహణలో కొనసాగుతున్న ముత్తారం ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో గురువారం ముత్తారం రైతు వేదికలో మిర్చి పంట ప్రాసెసింగ్‌పై రైతులకు ఎన్ఐఎఫ్‌టిఇఎం ప్రతినిధులు అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సులో రైతులకు వ్యవసాయాధికారులు మిర్చి పంటలో మేలైన రకాలను ఎంచుకొని ప్రాసెసింగ్ చేసి చేస్తే రైతుకు ఆదాయం ఎక్కువ వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మిర్చి ప్రాసెసింగ్ చేసేందుకు మహిళలతో ప్రత్యేకంగా ఎఫ్‌పిఓ ఏర్పాటు చేసేందుకు ఎస్‌హెచ్‌జి మహిళలతో చర్చించారు. అదేవిధంగా వ్యవసాయ పంట క్షేత్రంలో సందర్శించారు. ఈ సదస్సులో ఎన్ఐఎఫ్‌టిఇఎం ప్రతినిధి జీవదొరై స్వామి, పెద్దపల్లి జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా సెరికల్చర్, అర్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, నాబార్డ్ డిడిఎం జయప్రకాష్, డిఆర్‌డిఓ శ్రీధర్, ఎఓ శ్రీకాంత్, హెచ్‌ఓ శ్రీకాంత్, ఎఈవోలు, డిపిఎం, ఎపిఎం, వెలుగు రేఖ గ్రామీణ అభివృద్ధి సంస్థ సిఈవో రజిత, ముత్తారం ఎఫ్‌పిఓ, సిఈవో శ్రీనివాస్, ఎస్‌హెచ్‌జి మహిళలు, రైతులు పాల్గొన్నారు.



# 7వ డివిజన్‌లో భూ కబ్జాదారునిపై కఠిన చర్యలు తీసుకోవాలని బస్తీవాసుల విజ్ఞప్తి

**మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బస్తీ వాసులు - సులబ్ కాంప్లెక్స్‌ను కూల్చివేసిన పెంచాల తిరుపతి**

**చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరిన బస్తీ వాసులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
7వ డివిజన్‌లో భూ కబ్జాదారునిపై కఠిన చర్యలు తీసుకోవాలని బస్తీవాసుల విజ్ఞప్తి చేశారు. డివిజన్ పరిధిలోని పవర్‌హౌస్ కాలనీలో 10 రోజుల క్రితం సులబ్ కాంప్లెక్స్‌ను అక్రమంగా కూల్చివేయటాన్ని నిరసిస్తూ బస్తీవాసులు, మహిళలు 7వ డివిజన్ కార్పొరేటర్ వేగోళపు రమాదేవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. విషయం తెలుసుకున్న కమిషనర్ నాగేశ్వర్ ఆ స్థలం వద్దకి చేరుకొని నిరసన చేపడుతున్న వారితో మాట్లాడారు. తమ అవసర నిమిత్తం నిర్మించిన మరుగుదొడ్లను అక్రమంగా కూల్చివేసిన భూ కబ్జాదారుడు అయిన పెంచాల తిరుపతిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మా బస్తీవాసులకు నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ స్థలాన్ని మాకు అప్పగించాలని కమిషనర్‌ను కోరారు. భూ కబ్జాదారునిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఈ సందర్భంగా బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. భూకబ్జాదారుడు పెంచాల తిరుపతిపై చర్యలు తీసుకోవాలని, స్థలాన్ని అప్పగించాలని, లేకపోతే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ఈ సందర్భంగా వారు తెలిపారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**వీణవంక, ప్రభాతవార్త:**
వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని నర్సింగాపూర్ గ్రామాలకు చెందిన వ్యక్తులు వివిధ కారణాలతో మృతి చెందగా, తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తమ నాయకులతో కలిసి గురువారం బాధిత కుటుంబాలను పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సర్పంచులు నీల కుమార్, గంగాడి సౌజన్య, తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ భానుచందర్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## రాజకీయ పరిణితి చెందిన శంకరయ్య.. మాజీ మంత్రి ఈటల రాజేందర్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత పొనగంటి శంకరయ్య రాజకీయంగా పరిణితి చెందిన గొప్ప నాయకుడని, ఆయన లేనిలోటు బిజెపి పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం జమ్మికుంటలో పొనగంటి శంకరయ్య దశదినకర్మ సంతాప సభలో ఈటల రాజేందర్ ముందుగా శంకరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ శంకరయ్య ప్రజా సమస్యలపై లోతైన అవగాహన కల్గిన నాయకుడని, సమస్య పరిష్కారం కోసం ఆయన తపించేవారని ఈటల రాజేందర్ గుర్తు చేసారు. తాను బిజెపి పార్టీలో చేరిన తర్వాత శంకరయ్యతో తనకు వీడదీయరాని బంధం ఏర్పడిందన్నారు. పేదలకు తాను నియోజకవర్గం చేసే సహాయ సహకారాలలో శంకరయ్యను ముందుంచి కొనసాగించానని ఈటల రాజేందర్ అన్నారు. శంకరయ్య చెప్పదలుచుకున్న విషయాన్ని ముక్కుసూటిగా చెప్పేవారని, అందరితో కలివిడిగా, సౌమ్యంగా ఉండేవారని ఈటల రాజేందర్ గుర్తు చేసారు. బిజెపి మంచి అంకిత భావం కల్గిన నేతను కోల్పోయిందని ఈటల ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సంపత్‌రావు, జీడి మల్లేష్, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, ఎర్రంరాజు సురేందర్‌రాజు, మాడ గౌతమ్‌రెడ్డి, పుప్పాల రఘు, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, సంపెల్లి సంపత్‌రావు, మాట్ల రమేష్‌తో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## హుజురాబాద్ డివిజన్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం.. ర్యాలీలు ప్రతిజ్ఞలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో గురువారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర ్భంగా మండల కేంద్రాలలో తహసిల్దారు్ల, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ర్యాలీలు నిర్వహించి, నాలుగు కూడళ్ల వద్ద ప్రతిజ్ఞలు చేయించారు. హుజురాబాద్ మండల కేంద్రంలో ఆర్డీవో రాజు తహసిల్దార్ విజయ్‌కుమార్, మాదవి, సిఐ రమేష్‌ల ఆధ్వర్యంలో కళాశాల విధ్యార్థినీ, విధ్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 18సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఎలా ఓటును సద్వినియోగం చేసుకోవాలో.. ఆర్డీవో రాజు సూచించారు. పట్టణంలోని పలుచోట్ల జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విధ్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విధ్యార్థులు ప్లేకార్డులతో నినాదాలు చేసారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద తహసిల్దార్ కార్యాలయం వద్ద ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువ ఎంతో గొప్పదో.. ఎలా సద్వినియోగం చేసుకోవాలో.. ఎలా ఫలితాలు వస్తాయో.. ఆర్డీవో రాజు వివరించారు. ప్రజాస్వామ్యంలో మంచి నాయకున్ని చూసి ఓటు వెయ్యాలని, ప్రలోభాలకు గురికాకుడదని, అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని రాజులావుతారో.. అమ్ముకుని బానిసలు అవుతారో.. అది మన చేతిలోనే ఉందని ఆర్డీవో అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఏఎస్‌పి మోహన్, సిపిసి సూపర్‌వైజర్ అమర్నాద్, నాయబ్ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు సతీష్, రంజీత్, అంగన్వాడీలు, బిఎల్ఓలు, విద్యార్థినీ, విధ్యార్థులు పాల్గొన్నారు.



## ఎంవిటిసిలో అదనపు తరగతి గదులను ప్రారంభించిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

ఎంవిటిసిలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, నూతనంగా సింగరేణి ఉద్యోగాలు చేసేందుకు వచ్చే యువ ఉద్యోగులకు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించుటకు, యంత్రాలతో పనులు చేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ సభ్యులతో తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగుల సౌలభ్యం కోసం 16లక్షల రూపాయల ఖర్చుతో అన్ని సౌకర్యాలతో ఈ అదనపు గదులు నిర్మించడం జరిగిందని తెలిపారు. ఇక్కడ బోధించే విషయాలను అవగాహన చేసుకొని పని స్థలాలలో అమలు పరచాలని అన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, యుఎంటిఐ ఎస్సీ హుస్సేన్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఎంవిటిసి మెనేజర్ శ్రీ రంగారెడ్డి, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, జెఇ సివిల్ రాధాకృష్ణ, ఎఐటియుసి ప్రకాష్, అన్నారావు, ఎంవిటిసి సిబ్బంది, పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:**

వేములవాడ రాజరాజేశ్వర స్వామిని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు గురువారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించి, ఆయలంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సెస్ చైర్మన్‌కు ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ నేతలు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

హైదరాబాద్ పట్టణంలోని ఎల్‌బి స్టేడియంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర బూత్ లెవల్ (బిఎల్‌ఎ) ఏజంట్ల మీటింగ్‌కు సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఇందులో బూత్ నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని హైదరాబాద్ తరలిన నాయకులు తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లను ఉద్దేశించి, వారికి రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రాణ నష్టం జరుగుతుందని, రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ పాటించి, ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను, బ్లాక్ స్పాట్, హాట్ స్పాట్లను గుర్తించారు. కార్యక్రమంలో ఎంఎంవిఐ మధు, ఎస్ఐ విజయేందర్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## ఎస్ఐ ప్రశాంత్ రెడ్డిని సన్మానించిన రెడ్డి సంఘం నేతలు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ రెడ్డిని రెడ్డి సంఘం గ్రామ అధ్యక్షులు ఎడమల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డిసంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణారెడ్డి, ఎడమల హనుమంత రెడ్డి, సంజీవ రెడ్డి, జయరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు పశుగ్రాసం అందజేత



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీధర్మ శాస్త్ర గోశాలలోని గోవులకు గ్రాసం నిమిత్తం సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జున్ గౌడ్ శ్వేత దంపతులు, కూతుర్లు తాటి సహస్ర, ప్రమోదిని పుష్య పౌర్ణమి సందర్భంగా గోవులకు యాభై కేజీల దాన అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, గోశాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య, జక్కి రమేష్, ఎనగందుల శివ క్రిష్ణ పాల్గొన్నారు. దాతకు గోశాల ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటరు ప్రతిజ్ఞ



**ముత్తారం, ప్రభాతవార్త:**

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్తారం మండలంలోని పోతారం పాఠశాల పోలింగ్ బూత్ 277లో అంగన్‌వాడీ టీచర్, బిఎల్ఓ శోభరాణి ఓటర్లచే గురువారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, పంచాయతీ కార్యదర్శి జీవన్ ప్రసాద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు ఐలమ్మ, గ్రామంలోని యువతీ, యువకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారి వివరాలను ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్తమ ఉద్యోగులుగా ఓసిపి 3 ఓవర్ మెన్ దొంగరి శ్రీనివాస్, డ్రిల్ ఆపరేటర్ మందల బానేష్, వకీలుపల్లి మైన్ సపోర్ట్‌మెన్ గుండపు నారాయణ, జనరల్ మజ్దూర్ కర్రె సాగర్, ఓసిపి 3 సిహెచ్‌పి టెండర్ గుడేపు శంకర్‌లు ఎంపిక కాగా, ఉత్తమ సూపర్ వైజర్‌గా ఆర్జీ 2 ఏరియా వర్క్‌షాప్ ఫోర్మన్ పోశాల సంపత్ కుమార్ ఎంపికయ్యారు. ఉత్తమ అధికారులుగా ఓసిపి 3 అడిషనల్ మెనేజర్ ఆర్.రమేష్, ఇపి ఆపరేటర్ రజాలీ అలి ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సింగరేణి ఆధ్వర్యంలో జరిగే వేడుకల సందర్భంగా వీరిని ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను ముఖ్య అతిథులు అందజేయనున్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన యాదవ సంఘం నేతలు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండల ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ రెడ్డిని మండల యాదవ సంఘం అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో మండల యాదవ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐని కలిసిన వారిలో మండల యాదవ సంఘం అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, గోగు శ్రీనివాస్ యాదవ్, చరణ్ యాదవ్, కనకరాజు, లచ్చయ్య, కొమురయ్య, కిషన్ తదితరులున్నారు.

## మొక్కు చెల్లించుకున్న మాజీ జడ్పీటిసిలు

**ముత్తారం, ప్రభాతవార్త:**

శ్రీధర్‌బాబు మంథని ఎమ్మెల్యేగా భారీ విజయం సాధించి, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి, కీలక మంత్రి బాధ్యతలు స్వీకరించాలని మేడారం సమ్మక్క సారలమ్మలకు మాజీ జడ్పీటిసిలు నాగినేని జగన్మోహన్ రావు, మైదం భారతి వరప్రసాద్ మొక్కుకున్న మొక్కును గురువారం తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కుకున్నట్లుగాననే అమ్మవారి ఆశీర్వాదాలతో శ్రీధర్ బాబు మంథని ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్ర ప్రభుత్వం కీలక మంత్రిగా బాధ్యతలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదాలతో మళ్లీ వచ్చే ప్రభుత్వం శ్రీధర్‌బాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని అమ్మవార్లకు మొక్కుకున్నట్లు వారు తెలిపారు. మంథని నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా అమ్మవారు శక్తిని ఆయనకు ప్రసాదించాలని వేడుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలతో ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఇప్పటికే రెండు పథకాలు అమలు చేసి ప్రభుత్వం చూపించిందని, మరో నాలుగు పథకాలు త్వరలోనే అమలవుతాయని అన్నారు. వారి వెంట ఆదివారంపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు మైదంబుచ్చయ్య, వేపచెట్టు రాజేశం, అట్టె తిరుపతి రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, కన్నూరి నర్సింగ రావు, చేవుల కోటి, గొడితల సంతోష్, కన్నూరి శ్రీకాంత్, 30 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి



ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేయవద్దు
వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం
పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త:

ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతోనే పనిచేస్తే అభివృద్ధి సాద్యమౌవుతుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ అద్యక్షులు చిలుక రవీందర్ అద్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అథితిగా హజరై మాట్లాడారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేయవద్దని సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్బంగా సమస్యలపై సమావేశంలో వాడివేడి చర్చ కొనసాగింది. మండల తహసీల్దార్ సమయపాలన పాటించడం లేదని మద్యాహ్నం వరకు కార్యాలయానికి వస్తున్నారని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపిపి చిలుక రవీందర్ సూచించారు. రాగంపేట, రెవెల్లి మీని ట్యాంక్‌బండ్‌కు ఎల్లంపల్లి పైపు లైను నుండి నేరుగా నీటి సౌకర్యాన్ని కల్పించాలని ఎంపిటిసి సభ్యులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి కోరారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు పెన్షన్ సౌకర్యం కల్పించి వారి విషయాలను గోప్యంగా ఉంచాలని అన్నారు. ఆశ వర్కర్లు ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని పలువురు సర్పంచ్‌లు కోరారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలకు పక్కా భవనం నిర్మించేందుకు చర్యలు చెపట్టాలని గుమ్లాపూర్ ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అనుమతి లేకుండా చర్చీలు నిర్మిస్తున్నారని దీనిపై పంచాయితి రాజ్ అధికారులకు, తహసీల్దార్‌కు విన్నవించిన చర్యలు తీసుకోవడం లేదని ఎంపిటిసి ఫోరం అద్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి ఆరోపించారు. ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు క్రిస్‌మస్ కనుకగా పంపే దుస్తులు వారికి చేరడం లేదని అధికారులు ఎలాంటి పంపిణి రిజిస్ట్రర్‌లు ఎందుకు నిర్వహించడం లేదో సమాదానం చెప్పాలని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. మండలంలో చట్టవ్యతిరేక మతమార్పిడి వాణిజ్య పరిశ్రమగా కొనసాగుతుందని క్రిష్ణారెడ్డి ద్వజమేత్తారు అన్ని గ్రామ పంచాయితి పరిదిలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని తక్షణమే మంజూరు చేసి అదుకోవాలని సర్పంచ్‌లు వారి గోడును వెళ్లబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, ఎంపిడిఒ స్వరూప, మండల తహసీల్దార్ జక్కని నరేందర్, మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్బంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు ఉదయం అమ్మవారికి అభిషేకం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్బంగా భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని దైవదర్శనం చేససుకున్నారు. మద్యాహ్నం ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పల్లకిసేవ, ఉంజల్ సేవ, నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పల్లకి సేవలో తనివితీరినారు. ఈ సందర్బంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్, జ్ఞాన సరస్వతి వారి సేవా కార్యక్రమాలను అందించారు.

## ఓటర్ దినోత్సవంపై అవగాహన




చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో ఓటర్ దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ. శరత్‌బాబు పాల్గొని మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాధన్యత దాని విలువలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌తెలుగు అద్యాపకురాలు కె. సబితరాణి, అద్యాపకులు ఎ. లక్ష్మణ్‌కుమార్, ఎల్. కనుకయ్య, రాజేశం, శ్రీనివాస్, భరణి, రాజశేఖర్,మనోహరస్వామి, ఐలయ్య, రాజమౌళి, కొండయ్య, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, అద్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ తండ్రి సత్తు నర్సయ్య మృతి చెందగా వారి బౌతిక గాయాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సందర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కొట్టె అశోక్, మునిగాల చందుగౌడ్, గుర్రం భూంరెడ్డి, సంబోజి సునిల్, ముద్దసాని రంగన్న, పలువురు కాంగ్రెస్ నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్యకు కోటి తలంబ్రాలు



చొప్పదండి ప్రభాతవార్త:

అయోద్య రామయ్య ప్రాణ ప్రతిష్ట క్రతువు అయిన సందర్బంగా అయోద్యలోని ఫిబ్రవరిలో రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రసుట సీతారాముల కళ్యాణ మహోత్సవానికి శ్రీకారం చుట్టారు. గోటితో వొలిచే కోటి తలంబ్రాలు, లక్ష దీపోత్సవ వత్తులు తయారు చేయడానికి చొప్పదండి పట్టణమునకు చెందిన సాయి మహిళా సేవా సమితికి ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డి అంతర్జాతీయ శ్రీక్రిష్ణ సమితి నియోజకవర్గ ఇంచార్జీ దూస రాము అందజేశారు. తలంబ్రాల వడ్లు, వత్తులు కావల్సిన వారు సాయి సేవా సమితి ఆద్వర్యంలో దండె లావణ్యను సంప్రదించాలని కోరారు. సాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యులు దండె లావణ్య అయోద్య రామయ్య ప్రాణప్రతిష్ట విజయ సంకల్పం చేపట్టి ఇంటింటికి హనుమాన్ చాలిసా విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ గురరం హన్మంతరెడ్డి, దండె లింగయ్య, కటకం మహేష్, తాటిపెల్లి అంజయ్య, మామిడాల వెంకటాద్రి, దండె లావణ్య, కటుకం రమాదేవి, దూస లావణ్య, దూస శారద, బ్రహ్మణపల్లి లత, వెంగళ భారతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితి నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో మహత్మాగాందీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా నిర్మాణం చెపట్టిన గ్రామ పంచాయితి నూతన భవానాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాలక వర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి, ఎంపిటిసి గొల్ల సనంద గట్టయ్య, ఉపసర్పంచ్ మొగిలి సమ్మయ్య, వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు, మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరూమండ్ల మానస గంగయ్య గౌడ్, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, కొత్తూరు మహేష్, మావురపు రాములు, ఎల్లాల అదిరెడ్డి, జక్కుల అనిల్ కుమార్, గంగారం, రాజమౌళి, జక్కుల అనిల్‌కుమార్, గంగారాం, రాజమౌళి, సోమిడి శ్రీనివాస్, జనార్ధన్, మచ్చ రమేష్, మణిశంకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రాపెల్లి ఐలయ్య, చిలుముల స్వప్న, ఇరుకుల్ల సంతోష్, మొగిలి రమేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్దికి విరాళం



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన తాళ్లపల్లి కరుణ చత్రపతి శ్రీనివాస్ దంపతులు విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు పదివేల ఐదువందల ఆరువై తొమ్మిది రూపాయల నగదును ఆలయ నిర్వాహకులకు అందజేశారు. అమ్మవారి కరుణ కటాక్షాలు వారిపై కుటుంబ సభ్యులపై ఉండాలని ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం వీరు ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానఅర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శశికళ దంపతులు శ్రీ బాష్యం నవ్యకుమార్ శరణ్య దంపతులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్ధిక సహాయం

చొప్పదండి ప్రభాతవార్త: పట్టణ పరిధిలోని 10వ వార్డు పోలీస్‌స్టెషన్ సమీపంలో నివాసం ఉంటున్న బొడిగె రాజయ్య (75) అనారోగ్యంతో మృతిచెందగా వారు నిరుపేదలైనందున అంత్యక్రియలకు రామకృష్ణ సేవాసమితి వారిని సంప్రదించగా దాత తాళ్లపల్లి లావణ్య గంగయ్య స్పందించి వారిఅంత్యక్రియలకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బొడిగె రాజయ్య సతీమణి లస్మవ్వకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందిస్తున్న దాతలకు రామకృష్ణ సేవా సమితి తరుఫున హీదయపూర్వక కృతజ్ఞాతాబివందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, సభ్యులు గుండేటి చిరంజీవి, 11వ వార్డు కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించుకొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి పాల్గొన్నారు. జాతీయయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమిషన్ సిఈవో అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ భారత దేశం స్వాతంత్రం సాధించిన తరువాత అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ భారత ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేసుకొని, ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించు కుంటున్నామని అన్నారు. ఓటరుగా మనమంతా బాధ్యతగా వ్యవహరించ లని, ఓటు హక్కు వినియోగించుకోవటంలో గర్వపడాలని, సీనియర్ ఓటర్లు ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు వినియోగించుకుంటూ మనకు ఆదర్శంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ సిహెచ్. మధు మోహన్, జిల్లా అధికారులు, ఎలక్షన్ డిటి ప్రవీణ్, సిబ్బంది తదితరులున్నారు.

# విద్య ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

విద్య ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మన జీవన విధానంలో మార్పు సాధ్యమవుతుందని, సమాజంలో గౌరవ ప్రదమైన స్థాయికి చేరుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో టీ షర్ట్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ మాట్లాడుతూ ప్రతి మనిషికి విద్య చాలా అవసరమని, మన జీవితాన్ని స్వతంత్రంగా ఇతరులపై ఆధార పడకుండా జీవించాలంటే కూడా కనీస విద్య చాలా అవసరమని కలెక్టర్ అన్నారు. 10వ తరగతి పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ చేసి ఉపాధ్యాయులచే ప్రతి రోజూ ఉదయం వేకప్ కాల్స్ ద్వారా పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా చూస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ చంద్రమౌళి, మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్, జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, పాఠశాల ఇన్‌ఛార్జి రామేశ్వర్, అప్పన్నపేట గ్రామ సర్పంచ్ స్వరూప, పూర్వ విద్యార్థులు సఖీ కేంద్రం సిబ్బంది, డిహెచ్‌ఈడబ్ల్యు కో ఆర్డినేటర్ దయా అరుణ, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్.సంధ్యారాణి తదితరులున్నారు.

# ఆధునిక పద్ధతులతో లాభదాయక సాగు

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రైతులు ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ లాభదాయక సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని రైతు వేదిక వద్ద కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన విశ్వ విద్యాలయం, మల్లారెడ్డి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కృషి విజ్ఞాన కేంద్రం రైతు సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఆధునిక సాగు పద్ధతుల స్టాల్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. పంట మార్పిడి విధానం ప్రోత్సహిస్తూ రైతులకు వివిధ రకాల పంటలు సాగు చేయాలని, మార్కెట్ ఉన్న పంటలు, వాటి సాగు విధానాలపై రైతుకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి గ్రామంలో కూరగాయల సాగు బాగా జరుగుతుందని, జిల్లాలోని రైతులకు ఇక్కడి రైతులు ఆదర్శవంతంగా నిలుస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ బ్రాహ్మణపల్లి గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన్ కేంద్రం ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్ట్, హెడ్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, మల్లారెడ్డి కాలేజీ అగ్రికల్చర్ డీన్ డాక్టర్ రాజారెడ్డి, ఎడిఎ శ్రీనాథ్, హెచ్ఓ జ్యోతి, సర్పంచ్ మల్లేశం, ఉప సర్పంచ్ ఓదెల రాజు, పంచాయతీ సెక్రటరీ కిరణ్, ఎవో ఐలవేణి, ఎఫ్‌పిఓ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు, మల్లారెడ్డి, కెవికె సైంటిస్టులు, వెంకన్న, భాస్కర్, కిరణ్, వినోద్, రైతులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

– ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద హెల్మెట్, ట్రాఫిక్ రూల్స్ పై వాహనదారులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో కలిసి హెల్మెట్ ఉపయోగం, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. హెల్మెట్ ధరించిన వాహనదారులకు చాక్లెట్లు ఇచ్చి పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపరాదని అన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లరాదని, ట్రాఫిక్ జంక్షన్‌ల వద్ద సిగ్నల్స్‌ల వద్ద నిబంధనలను అతిక్రమించరాదని అన్నారు. మితిమీరి వేగంతో వాహనం నడిపే వారికి చట్టపరంగా జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. సీట్ బెల్టులు ధరించి కారు నడపాలని సూచించారు.

# మార్చ్ ఫాస్ట్ బ్యాండ్ బహుకరణ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.




గుర్రం లచ్చయ్య రామవ్వల జ్ఞాపకార్థం వారి మనువడు తంగళ్ళపల్లి మండలంలోని తాడూర్‌కు చెందిన గుర్రం కృష్ణ చైతన్య తాడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మార్చ్ ఫాస్ట్ కోసం రెండు మార్చ్ ఫాస్ట్ బ్యాండ్‌లను గురువారం బహుకరించారు. ఈ సందర్భంగా మార్చ్ ఫాస్ట్ బ్యాండ్‌లను బహుకరించినందుకు గాను కృష్ణ చైతన్యకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.మనోహర్, ఇ.రఘుపతి రావు, ఎన్.భాస్కర్, పి.చంద్రమౌళి, బి.రవి, ఎన్.రమేష్, ఎం.అపర్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులున్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

–ఎస్సై అంజనేయులు

కోనరావుపేట,ప్రభాతవార్త:

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వసూళ్లకు పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసిన రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై డి.అంజనేయులు పేర్కొన్నారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తాడు మల్లేశం అనే వ్యక్తిని అరెస్ట్ చేశామన్నారు. ఈ నెల 18న వార్త దినపత్రికలో అభివృద్ధి పేరిట పైసా వసూల్ అనే కథనం ప్రచురితం కావడంతో,దాని పై పూర్తి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. వెంకట్రావుపేట గ్రామ శివారులోని మూలవాగు వద్ద ఇసుక ట్రాక్టర్ల నుంచి రూ.150లు వసూలు చేపడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. దీనికి బాధ్యులైనా మల్లేశం పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడితే కేసులు నమోదు చేసి, జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్సై డి. అంజనేయులు వివరించారు.

# ఛలో హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్, ప్రభాతవార్త.




ఛలో హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి బూత్ లెవల్ ఏజంట్స్ సమావేశానికి ముస్తాబాద్ మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంగా జరిగిన ఈ బూత్ లెవల్ ఏజంట్స్ సమావేశానికి ముస్తాబాద్ మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక బస్సు ద్వారా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ముస్తాబాద్ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భాను చందర్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఎఎల్‌పి నుంచి గోదావరిఖని వెళ్లే దారిలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఓసిపి 3 చెక్‌పోస్ట్ వద్ద రోడ్డు పక్కన ఉన్న సిమెంట్ ఫిల్లర్‌ను ద్విచక్ర వాహనంతో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండ శశి కుమార్ (31) ఆర్జీ 3 ఏరియా ఎఎల్‌పి గనిలో జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తున్నాడని తెలిపారు. ఉదయం షిఫ్ట్ విధులు ముగించుకొని ద్విచక్ర వాహనం ఎపి 15 ఎఎస్ 0961పై గోదావరిఖని తిలక్ నగర్‌లోని ఇంటికి వెళ్తుండగా, రోడ్డు పక్క ఉన్న సిమెంట్ ఫిల్లర్‌ను ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని గోదావరిఖని టూటౌన్ సిఐ 2 అఫ్జలుద్దీన్, ఎస్ఐ చంద్రశేకర్ పరిశీలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ నేతలు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంద్రచారి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఇంచార్జీల సమావేశానికి కాంగ్రెస్ నేతలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల బూత్ లెవల్ కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకం

## ఆర్డీవో హనుమ నాయక్

మంథని - ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకమైనదని మంథని ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆర్డీవో ఆధ్వర్యంలో పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులతో ఓటుహక్కుపైన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుండి గాంధీచౌక్ వరకు ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా లో విద్యార్థులచే మానవ హారం నిర్వహించి వారిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటు హక్కును వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్ తో తొలిసారి ఓటువేసి యువతను ఆర్డీవో సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఉందన్నారు.తొలుత 21 సంవత్సరాలకు ఓటు హక్కు ఉండేదని ప్రస్తుతం 18సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మంథని నియోజకవర్గంలో 82శాతం ఓటింగ్ జరిగిందని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 100శాతం ఓటింగ్ జరుగాలన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటుహక్కు ద్వార ప్రజాస్వామ్య ప్రభుత్వం నిర్మాణం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ రాజయ్య, ఏవో తూము రవిందర్, ఎలక్షన్ డిటి ఠాకూర్‌సంతోష్ సింగ్, డిటి ఎస్.గిరి ఆర్ఐలు రాజిరెడ్డి, త్రివేణితో పాటు పోలీస్ అధికారులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

## - తహశీల్దార్ శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో గురువారం విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయువు పట్టు అని, మన దేశంలో స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ, లోక్ సభ, రాజ్య సభ, రాష్ట్రపతి ఎన్నికల వరకు ఓటర్ ఎవరైనా ఓటే కీలకం అని, అయితే ఏ స్థాయి ఎన్నికలైనా నేడు అత్యధికులు ప్రలోభాలకు లొంగిపోయి ఓటు వేయకపోవడం, అసలు ఓటు హక్కు వినియోగించుకోకపోవడం కనిపిస్తుందని, నిజాయితీగా రాష్ట్ర, దేశ భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని మంచి, చెడు ఆలోచించి, ఓటు వేసే వారి సంఖ్య నానాటికి తగ్గిపోతుందని అన్నారు. దీని వల్ల నిజాయితీ పరులు నిజంగా ప్రజా సేవ చేద్దామనుకునే వారు రాజకీయాల్లోకి రావడం లేదని, ఎన్నికల రోజున ఓటరు సౌకర్యార్థం ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినా... నగరాలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు చాలా మంది చదువుకున్న వారు, మేధావులు,



ముందుకు రావడం లేదని, అందుకు హైదరాబాద్ నగరంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలే నిదర్శనమని, కారణం ఏదైనా ఓటు హక్కు వినియోగించుకోకపోవడం ప్రజాస్వామ్యం హననమే కాదు బాధ్యతా రాహిత్యం కూడా అని, వీరి వల్ల గెలుపు, ఓటములు తారుమారయ్యాయని, ఇప్పటికే మద్యం, డబ్బు గెలుపు ఓటమిలోకీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కాబట్టి ఓటరు అభ్యర్థుల గుణ గనాలను, చరిత్రను పరిగణలోకి తీసుకొని ఓటు వేయాలని, రాష్ట్ర, దేశ భవిష్యత్ గురించి సీరియస్‌గా ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. సక్రమంగా ఓటు వినియోగించుకుంటేనే రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలోసింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు చిలుక పెంటయ్య, పులి సత్యం, బత్తుల కమలాకర్, సిరికొండ శ్రీనివాస్, కనకరాజు, ఎంపిటి ప్రదీప్, ఆర్ఐ రవి, శ్రీనివాస్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 55ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

## - ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జీవో నెంబర్ 55ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఎబివిపి పెద్దపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించవద్దు జీవో నెంబర్ 55ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని యూనివర్సిటీ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులపైన, రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ పైన పోలీసులు క్రూరంగా వ్యవహరిస్తూ జుట్టు పట్టుకోని బైక్‌పైన లాగుతూ వెళ్లడం రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గ పాలనకు నిదర్శనమని, వెంటనే దీనికి కారణమైన కానిస్టేబుల్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మును గురువారం దహనం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని, లేని



పక్షంలో ఎబివిపి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని కార్యచరణ రూపొందించి, యూనివర్సిటీలో గుంట భూమి కూడా వదలమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎబివిపి తరుపున హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అజయ్, అరవింద్, రాకేష్, వంశీ, సాయి తేజ, శ్రీదత్త, ఆదిత్య, విష్ణు, గణేష్, శివ, సూర్య, మారుతి, అభిషేక్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ టికెట్ స్థానిక మాదిగలకే ఇవ్వాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ టికెట్ స్థానికులకు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనరసింహకు మామిడిపల్లి బాపయ్య విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని తాజ్ దక్కన్ హోటల్‌లో మాదిగ చమార్స్ మేధావుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో గెలుపొందిన మాదిగ ఎమ్మెల్యేకు ఘన సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మామిడిపల్లి బాపన్న మాట్లాడుతూ ఎస్సీ రిజర్వుడ్ స్థానం అయిన పెద్దపల్లి ఎంపీ టికెట్‌ను స్థానికంగా ఉండే కాంగ్రెస్ పార్టీలో కష్టపడుతున్న మాదిగలకే టికెట్ ఇవ్వాలనిమంత్రిని కోరారు. పెద్దపల్లిలో జనాభా దృష్ట్యా మాదిగలు అధికంగా ఉన్న, ఇప్పటి వరకు ప్రాతినిధ్యం వహించే అవకాశం రాలేదని అన్నారు. స్థానిక నాయకుడికి అవకాశం కల్పించడం ద్వారా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుందని అన్నారు. పెద్దపల్లి ఎంపీ టికెట్ స్థానిక మాదిగ కాంగ్రెస్ నాయకుడికి ఇచ్చినట్లయితే ఎన్నికల్లో ఊరూర తిరిగి ప్రచారం చేసి గెలిపించుకుంటామని అన్నారు. దీనికి మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగాస్పందించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎఐసిసి కార్యదర్శి సంపత్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మంద సామ్యేల్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, మైస రాజేష్, జిల్లా అధ్యక్షులు లంక సదయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, కాంపెల్లి సతీష్, టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం తదితరులున్నారు.



మంథని వార్త

# గుంజపడుగు పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని గుంజపడుగు జడ్పీహైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు అనీమియా ముక్త తెలంగాణ కార్యక్రమంలో భాగంగా గురువారం రక్తపరీక్షలు నిర్వహించారు. 9,10వ తరగతులకు చెందిన విద్యార్థులకు నిర్వహించిన ఈ రక్తపరీక్షల్లో 8మంది విద్యార్థులు రక్తహీనతతో ఉన్నారని వారికి రక్తం పెంపొందేవిధంగా ఐరన్ మాత్రలతో పాటు ఆరోగ్య సూత్రాలు, సలహాలు ఇవ్వటం జరిగిందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆవో దాసరి లక్ష్మి, ఫార్మసిస్టు రఘునాయక్ ఎఎన్ఎం సరోజ, లీలా తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.





మండలంలోని తుర్కల మద్దికుంట జడ్పి ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య సహాయకులు లయన్ అబ్దుల్ వాసే కంటి పరీక్షలు నిర్వహించారని క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పూదరి దత్తా గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని 25 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, ఇద్దరికి 02 దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించామని అన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేసుకొని చూపు తగ్గకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయప్రద సంజీవ రెడ్డి, వార్డు సభ్యులు తాజుద్దీన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరీక్ష లేకుండా రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

## రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుకు ఏఎన్ఎంల సంఘం నాయకురాలు మమత విజ్ఞప్తి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రజలు,తల్లిబిడ్డల ఆరోగ్యంతో పాటు అన్ని రకాల వ్యాధుల నిర్మూలనకు కృషి చేస్తున్న రెండవ ఎఎన్ఎం ,యూపిహెచ్సి,కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 6 వేల మంది ఎఎన్ఎంల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిలు హామీ ఇచ్చారు.రెండవ ఎఎన్ఎంలతో పాటు వివిధ రకాల రిక్రూట్మెంట్ అయి గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంలను ఆంక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని కోరుతూ తెలంగాణ ఎన్‌హెచ్ఎం రెండవ ఎఎన్ఎంల అసోసియేషన్ రాష్ట్ర నాయకురాలు పడాల మమత బుధవారం రాత్రి జగిత్యాలలో మంత్రి శ్రీధర్‌బాబు,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలకు వినతిపత్రం ఇచ్చారు.సమస్యల పరిష్కారానికి వారు సానుకూలంగా స్పందించారని మమత తెలిపారు.ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ గత ఏడాది జూలై నెలలో విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి ఎలాంటి రాత పరీక్షలు లేకుండా ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరినట్లు వివరించారు.గ్రామాల్లో అంటురోగాలు,ఇతర వ్యాధులు



ప్రబలితే డాక్టర్లు కాదని ప్రజలతో మమేకమై ఎఎన్ఎంలు వైద్య సేవలు అందిస్తుంటారని గుర్తు చేశారు.సమస్యలపై సానుకూలంగా స్పందించి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారని మమత వివరించారు.మంత్రి శ్రీధర్‌బాబుకు ఎఎన్ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను జీవన్‌రెడ్డి వివరించారు.కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం,కాంగ్రెస్‌నేత జువ్వాడి నర్సింగరావు,తాటిపర్తి విజయలక్ష్మి,తాటిపర్తి శోభారాణిలు పాల్గొనగా మమత వెంట చిలుకమ్మ వసంత, మేరీ,జయప్రద,సుప్రియ,శైలజ,రాధ,విజయలక్ష్మి,నీరజలున్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణ 18వ వార్డు బట్టివాడకు చెందిన ఏనుగుల గంగ మల్లయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట కౌన్సిలర్ చుక్క నవీన్,మాజీ కౌన్సిలర్ ఏనుగుల భూమయ్య ,నాయకులు ఏనుగుల నరేష్,జంగిలి శశి,తదితరులు ఉన్నారు.అనంతరం జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన చందా జగన్‌రావు తండ్రి చందా జలపతిరావు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట సర్పంచ్ రజిత శేఖర్,నాయకులు చందాసాం ఐ,గంగారావు,ర విగౌడ్,ప్రతాప్‌రావు,మహిపాల్‌రావు,రాధాకిషన్‌రావు, తదితరులు ఉన్నారు.అనంతరం జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామ బిఆర్ఎస్ కార్యకర్త నత్తి వినోద్



తల్లిలక్ష్మి గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం గుల్లపేట గ్రామ కారోబార్ షేక్ అబ్దుల్లా తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,సర్పంచ్ జక్కుల తిరుపతి,ఎంపిటిసి దమ్మ సురేందర్‌రెడ్డి,ఎంసి డైరెక్టర్ దమ్మారాజిరెడ్డి,అనంతారం ఉపసర్పంచ్ మహేష్,నాయకులు రాజన్న,మల్లేషం,శ్రీపాల్ తదితరులు ఉన్నారు.

# ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.ఎమ్‌జిఎన్ఆర్ఇజిఎస్ నిధులు ఒక కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన జగిత్యాల అర్బన్ మండల ప్రజాపరిషత్ నూతన భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి ఛైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పల్లెల రూపు రేఖలు మారిపోయాయి.పల్లె ప్రగతి కార్యక్రమంలో తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతినెల నేరుగా పంచాయతీలకే జనాభా ప్రాతిపదికన నిధులు విడుదల చేశారు.పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా పల్లె ప్రకృతి వనం వైకుంఠదామాలు కంపోస్ట్ షెడ్డు ట్రాక్టర్ ,ట్యాంకర్,హరితహారం ,నర్సరీలు ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.జాతీయస్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణలో మొదటి 20 స్థానాల్లో 19 తెలంగాణ గ్రామాలకే అవార్డులు దక్కాయి.పరిపాలన సౌలభ్యానికి కోసమే మండల పరిషత్ కార్యాలయం,గ్రామ పంచాయతీ కార్యలయాల నిర్మాణాలు.తెలంగాణ పల్లెలు నేడు దేశానికి రోల్‌మోడల్‌గా తయారయ్యాయని అన్నారు.ప్రతి గ్రామానికి ఒక కార్యదర్శిని నియమించి సర్పంచికి అధికారికి బాధ్యతలను పెంచి గ్రామాలను అన్ని రంగాల్లో అగ్రభాగంలో నిలిపారు కెసిఆర్ అని అన్నారు.ప్రతి గ్రామంలో నూతన కరెంటు స్తంభాలు,ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి నాణ్యమైన 24 గంటల విద్యుత్ సౌకర్యం ఉండడంతో రైతులకు,వివిధ



వృత్తుల వారికి ఉపాధి లభించి ఆదాయం పెరిగింది.కళ్యాణలక్ష్మి రైతుబంధు రైతుబీమా పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి.ఉపాధి హామీ పని దినాలను సమర్థవంతంగా ఉపయోగించుకున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే జగిత్యాల నియోజకవర్గంలో బీర్‌పూర్ మండలం,జగిత్యాల అర్బన్ మండలం ఏర్పాటు ద్వారా పరిపాలన సౌలభ్యం కలిగింది.అర్బన్ మండలాన్ని మరికొన్ని గ్రామాలతో ఏర్పాటు చేసే విధంగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పునర్వ్యవస్థీకరించే దిశగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మూలాసపు లక్ష్మి,జెడ్పిటిసి మహేష్,ఎంపిడివోలు శైలజారాణి,రాజేశ్వరి,ప్యాక్స్ ఛైర్మన్ మహిపాల్‌రెడ్డి,సర్పంచులు గంగాధర్,స్వప్న రాజేశ్వర్‌రెడ్డి,జయ రాజ లింగం, లక్ష్మణ్‌రావు,ప్రభాకర్,ఎంపిటిసిలు దమ్మ మల్లారెడ్డి,రాజశేఖర్‌రెడ్డి,కో ఆప్షన్ కుతుబొద్దీన్,ఎంపివోలు సలీం,రవి బాబు,మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్‌రావు,నాయకులు నక్కల రవీందర్‌రెడ్డి,గౌతు గంగాధర్,డిఈ మిలింద్,ఏఈ రాజామల్లయ్య,ఎమ్ఇవో గాయత్రి,గ్రామాల కార్యదర్శులు,నాయకులు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

*తుంగతుర్తి, జనవరి 25:*

మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి స్థానిక తహసీల్దార్ యాదగిరిరెడ్డి మాట్లాడుతూ నేడు జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటర్ ప్రతిజ్ఞ చదివి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్క ఓటరు తను నిస్వార్థంగా ఎవరి భయభ్రాంతులకు గురి కాకుండా ఓటును సద్వినియోగం చేసుకోవాలని ప్రజాస్వామ్యంలో అతిముఖ్యమైన హక్కు ఓటు హక్కు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీటీ హరిచంద్రప్రసాద్, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్ , ఆర్ఐలు మహమ్మద్ ఆలీ, రవీందర్‌రెడ్డి, ఎంఈఓ బోయిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య ఏటీఎం ఏపీఓలు రింగు కృష్ణ, నర్సయ్య, సీసీ గడ్డం యాదగిరిరెడ్డి, దశరథ, పెండేల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన సర్పంచ్

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని వెల్ది గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు పెంచాల రమ కుమారుడు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా, గురువారం వెల్ది గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం ఒక క్వింటాల్ బియ్యాన్ని మృతుడి కుటుంబానికి సర్పంచ్ అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన గ్రామసర్పంచ్ లక్ష్మీసాయికుమార్‌ను పలువురు గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో గురువారం అధికారులు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ తీసి, తహసీల్దార్ కార్యాలయ అవరణలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.ఏ పారూఖ్, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేందర్, ఆర్ఐ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది, బిఎల్‌వోలు, ఓటర్లు తదితరులు ఉన్నారు.

# రిపబ్లిక్ డే రోజున మాంసం విక్రయాలు నిషేధం

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 25 ప్రభాతవార్త*

జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలో మాంసం విక్రయాలు నిషేధిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి గురువారం అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ పట్టణంలోని చికెన్, మటన్, ఫిష్, ఇతర మాంసం విక్రయ దుకాణాలన్నీ 26న మూసివేయాలని ఏ విధమైన మాంసం విక్రయాలు చేయరాదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు జరిమానాలు విధించనున్నట్లు తెలి పారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

*ప్రభాతవార్త సూర్యాపేట:*

జిల్లా కేంద్రంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అదనపు కలెక్టర్ ఎ.వెంకటరెడ్డి, సంబంధిత అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. పాత ఎస్పీ ఆఫీస్ పరేడ్ గ్రౌండ్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ సందర్భంగా నిరంతర విద్యుత్, మెడికల్ స్టాల్స్, తాగునీరు, దయాస్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రోటోకాల్ విషయంలో ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. స్టాల్స్ వద్ద ఆయా శాఖల సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వేడుకలకు హాజరు కావాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇన్‌చార్జీ ఆర్డీవో కృష్ణయ్య, తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు పెట్టాలి

*పెద్దపూర్, జనవరి 25:*

కార్యాలయాల్లో సమాచార హక్కు బోర్డులు పెట్టాలని మండల సమాచార హక్కు చట్టం మండలాధ్యక్షులు మూల శేఖర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్టం 2005ను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. బోర్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. పౌరులకు, సిబ్బందికి సమాచార హక్కు చట్టం -2005పై అవగాహన పెంచుటకు ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో 6నెలల ఒకసారి అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. సమాచార హక్కు చట్టం 2005 సమర్థవంతంగా అమలు అయ్యేలా తగు ఆదేశాలను వీలైనంత త్వరగా జారీ చేయాలని తెలిపారు.

# ఇది దురహంకారం... దొర అహంకారం

- నోరు అదుపులో పెట్టుకో కేటీఆర్... అంటూ నిప్పులు చెరిగిన ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:** శాసన సభ్యులుగా బిసిలు, ఎస్సీలు ఎన్నిక కావడాన్ని కెటిఆర్ జీర్ణించుకోలేకపోతున్నాడని, మా ఎమ్మెల్యేల పట్ల అవహేళనగా కెటిఆర్ మాట్లాడటం దుర అహంకారానికి... దొర అహంకారానికి పరాకాష్ట అని కెటిఆర్‌పై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిప్పులు చెరిగారు. గురువారం మంత్రి సీతక్కతో కలిసి వేములవాడ రాజరాజేశ్వరున్ని దర్శించుకున్న తరువాత మీడియాతో ఆయన మాట్లాడారు. కరీంనగర్‌లో జరిగిన బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ సమావేశంలో కెటిఆర్ మతి భ్రమించి మాట్లాడారని అన్నారు. కెటిఆర్ ఇంకా అధికార మత్తులోనే ఉన్నాడని, ఏం మాట్లాడుతున్నాడో తెలియని స్థితిలో ఉన్మాదిలా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ ఎమ్మెల్యేలతో సహా తనపై చేసిన వ్యాఖ్యలను కెటిఆర్ వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఎస్సీ, బిసి సమాజానికి కెటిఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత, వెనుకబడిన వర్గాల ద్రోహిగా కెటిఆర్ వ్యవహార శైలి ఉందని అన్నారు. నోరు అదుపులో పెట్టుకో కెటిఆర్... పిచ్చి పిచ్చి ప్రేలాపనలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆది శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా మీ తండ్రికి, మీకు జ్యోతి రావు పూలే వంటి మహనీయులు గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు. అప్పుడు అసెంబ్లీ ఆవరణలో ఆ




మహనీయుని విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదంటూ ఎమ్మెల్సీ కవితను నిలదీశారు. 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రోజైనా ముఖ్యమంత్రి హోదాలో అంబేద్కర్ జయంతి, వర్ధంతిలకు మీ తండ్రి హారజయ్యారా అని ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించారు. ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిల బెట్టుకుంటుందని, ఇప్పటికే రెండు హామీలను అమలు చేశామని, ఆరోగ్య శ్రీ ద్వారా ప్రజలకు పది లక్షల మేరా వైద్య చికిత్స సేవలు అందిస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించామని అన్నారు. రానున్న రోజుల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు పరిచి చూపిస్తామని అన్నారు.

# ప్రజాస్వామ్యంను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

- ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది, బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- పోలింగ్ డేను పండుగల నిర్వహించాలి
- రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో 2వ స్థానంలో నిలిచాం
- జిల్లాలో 100 శాతం థర్డ్ జండర్ ఓటింగ్ జరిగింది
- జిల్లాలో 10,64,129 మంది ఓటర్లు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాతవార్త:** స్వేచ్ఛ, సమానత్వం, అభివృద్ధితో కూడిన సుస్థిర ప్రజాస్వామ్యాన్ని ఒక్క ఓటుతోనే సాధించుకోగలమని, అలాంటి ఓటింగ్ డేను మనందరం పండుగల నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మనదేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసారని, అలాంటి దేశ అభివృద్ధిని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల చేత, ప్రజల కొరకు పరిపాలనను నడిపే వ్యక్తిని ముందుండాలని అన్నారు. ఓటు నైతిక విలువలతో కూడినదని, దానిని ప్రలోభాలకు, స్వలాభాల కొరకు వినియోగించుకోకుడదని అన్నారు. జిల్లాలో అర్హులైన వారందరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా స్వీప్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్‌ల కొరకు హోం ఓటింగ్ విదానాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, కొన్ని చోట్ల ఓటర్లలో చైతన్యం కొరకు, దివ్యాంగులు తమకు కల్పించిన హోమ్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోకుండా స్వయంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయడానికి ఆసక్తి చూపారని తెలిపారు. జిల్లాలో మొత్తం 10,64,129 మంది ఓటర్లు ఉండగా అందులో మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకున్నవారు 44,434, దివ్యాంగులు 23,804 మంది ఉన్నారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో హోస్టల్ బ్యాలేట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంలో జిల్లా 2వ స్థానంలో నిలిచిందని, 100 శాతం థర్డ్ జండర్‌ల ఓటింగ్ జరిగిందని పేర్కొన్నారు. పోలింగ్ ఓటువేసిన ఓటరు ఎడమచేతి చూపుడు వేలుకు వేసే సిరా భారతదేశంలో తయారవుతుంది, దీనికి ఇతర దేశాలు కూడా మన



దగ్గర నుండే తీసుకుంటాయని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. భారతరాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కును ఎవరు ప్రలోబాలకు, వర్ణ బేషజాలకు తావులేకుండా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కరీంనగర్ అర్బన్‌లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైందని, వచ్చే ఎన్నికలలో ఓటర్లందరు తమ ఓటు హక్కును సద్వినియోం చేసుకొని జిల్లాను ముందంజలో నిలబెడదామని అందరు ప్రతిజ్ఞచేయాలని పిలుపునిచ్చారు. ఓటు వేసేటప్పుడు ఆలోచించి వేసి అర్హులైన వారిని ఎన్నుకోవాలని అన్నారు. స్వేచ్ఛగా, బాధ్యతగా ఓటు వేయాలన్నారు. చివరగా సీనియర్ సిటిజన్‌లను, దివ్యాంగులను సత్కరించి నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులను అందజేశారు. థర్డ్ జండర్లను, ఎన్నికలలో అత్యుత్తమ సేవలను అందించిన తహసిల్దార్‌లు, కలెక్టరేట్ సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ఓటు ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, టౌన్ ఎసీపీ నరేందర్, డిడబ్ల్యుఓ సరస్వతి, ఇంచార్జ్ మున్సిపల్ కమీషనర్ స్వరుపారాణి, ఏఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ ఎన్నికల్లో జిల్లా అధికారుల పనితీరు బేష్

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష
- జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల్లో జిల్లా అధికారుల పనితీరు బేస్ అని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అధ్యక్షతన గురువారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో జరిగిన ఏర్పాటైన జాతీయ ఓటరు దినోత్సవంలో కలెక్టర్‌తో పాటుగా అదనపు కలెక్టర్‌లు బిఎస్ లత,దివాకర్,ఆర్డీవో నర్సింహమూర్తి,జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె.లక్ష్మినారాయణ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఓటరు దినోత్సవం ప్రాముఖ్యత,గత శాసనసభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించిన సందర్బంగా స్వీప్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా ఓటరు అవగాహనర కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాల్లో జిల్లా అధికార యంత్రాంగం కృషిని కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు అభినందించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్‌తో పాటుగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణతో ఓటు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందని వివరించారు.అలాగే,రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సైతం జిల్లా అధికార యంత్రాంగం,రాజకీయ పార్టీలు, మీడియా, వివిధ వర్గాలవారితో పాటు యంగ్ ఓటర్లు సహకరించి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలని,ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని నోటాకు కూడా ఉపయోగించుకునే అవకాశం కూడా వినియోగించుకో వచ్చన్నారు.అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను,జిల్లా ఎన్నికల ఐకాన్‌లను ,స్వీప్ కమిటీని, అధికారులను ప్రశంసిస్తూ, మెమెంటోలు అందజేశారు.




## ఏబీవీపీ మహిళా నాయకురాలి
# దాడిని ఖండిస్తున్నాం

- తక్షణమే న్యాయ విచారణ జరిపించాలి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఏబీవీపీ మహిళా నాయకురాలిపై పోలీసులు వ్యవహరించిన తీరును సభ్య సమాజం అసహ్యాంచుకుంటోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఝాన్సీ ప్రజల కోసం నిజాయితీగా, శాంతియుతంగా పోరాడుతున్న నాయకురాలు, ఆమెను జుట్టుపట్టకుని స్కూటర్‌పై ఈడ్చుకుంటూ లాక్కుపోతారా? ఇంతకంటే హేయమైన చర్య ఉంటుందా అని ప్రశ్నించారు. సభ్య



సమాజం అసహ్యాంచుకుంటోందన్నారు. తక్షణమే సమగ్రమైన న్యాయ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్‌లో మీడియాతో బండి సంజయ్ కుమార్ మాట్లాడారు. విద్యారంగ సమస్యలపై నిజాయితీ, నిబద్ధతతో పోరాడుతున్న ఏబీవీపీ నాయకులపై పోలీసుల దాడి హేయమైనదన్నారు. గత ప్రభుత్వం ఏబీవీపీ నేతలపై విచక్షణారహిత దాడులు చేసి, నాన్ బెయిలెబుల్ కేసులు పెట్టి జైళ్లకు పంపిందన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైనా తన వైఖరిని మార్చుకుంటుందేమోనని భావించామని తెలిపారు. బుధవారం ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే, స్కూటర్‌పై వచ్చిన పోలీసులు ఆమె జుట్టుపట్టుకుని ఈడ్చుకుంటూ పోయి హేయంగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె తలకు గాయమై ఆసుపత్రి పాలైందన్నారు. ఝాన్సీ టెర్రరిస్టా? నక్సలైటా? కాదే, ప్రజల కోసం పోరాడుతుందన్నారు. ఆమెపై ఇంత నీచంగా వ్యవహరించడమా? తీవ్రంగా ఖండిస్తున్నాని అన్నారు. తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాల్సిన బాధ్యత డీజీపీపై ఉందన్నారు. కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం జాగ్రత్త తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను
# కలిసిన సీనియర్ కాంగ్రెస్ నేత



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరి గాంధీ గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదుపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

# సర్పంచ్‌లకు బకాయిలు చెల్లించాలి

**చందుర్తి, ప్రభాతవార్త:** ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాల్లో సర్పంచ్‌లు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలయ్యామని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి విజ్ఞప్తి చేశారు. వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన మంత్రి సీతక్కకు సర్పంచ్‌ల ఆవేదనను ఆయన వినిపించారు. సర్పంచ్‌లకు రావాల్సిన బకాయిలు వచ్చే విధంగా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని సర్పంచ్ జలపతి తెలిపారు.

